PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

లైఫ్ సైన్సెస్‌తో అంతర్జాతీయ కెరీర్‌కు బాటలు..



3లో

కాకతీయ కళాశాలలో ఎన్ఏటీఎస్ అవగాహన, నమోదు కార్యక్రమం


3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 314 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 07 నవంబర్ 2026

కొడంగల్ అభివృద్ధికి రూ.9,100 కోట్లు!

- మూడు రోజుల పాటు సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన..
13 అభివృద్ధి పనులకు శ్రీకారం



హైదరాబాద్,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. నవంబరు 7 నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా సుమారు రూ.9,100 కోట్లతో చేపట్టనున్న 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, పూర్తయిన పది ప్రభుత్వ భవనాలను ప్రారంభించనున్నారు.ఈ అభివృద్ధి పనుల్లో రూ.5,060 కోట్లతో రేడియల్ రోడ్డు2 నిర్మాణం, రూ.2,100 కోట్లతో మహబూబ్‌నగర్‌నారాయణపేటకొడంగల్ ఎత్తిపోతల పథకం రెండో దశ ఉన్నాయి. అలాగే రూ.1,410 కోట్లతో 223 బీటీ రహదారుల పనులు చేపట్టనున్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, రవాణా, పరిశ్రమల రంగాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. మిగతా2లో...

ఓటర్లకు మరో అవకాశం!

తెలంగాణ సహా ఏడు రాష్ట్రాల్లో
గల్లంతైన పేర్లకు మళ్లీ చోటు
అర్హులెవరూ ఓటు హక్కు కోల్పోకుండా
చర్యలు: కేంద్ర ఎన్నికల సంఘం



2లో

నేడే పరిషత్ ఎన్నికల ఓట్ల లెక్కింపు!

ఉదయం 8 గంటలకు ప్రారంభం..
రాష్ట్రవ్యాప్తంగా 365 కేంద్రాల్లో కౌంటింగ్
9,062 బల్లల ఏర్పాటు.. 30 వేల మందికిపైగా సిబ్బంది విధులు
70.72 శాతం పోలింగ్ నమోదు.. మూడు అంచెల భద్రత


2లో


బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

ఈ నెల 13న ఏర్పడే అవకాశం.. 15 నాటికి వాయుగుండంగా బలపడుతుందా?
తమిళనాడు తీరం వైపు పయనించే అవకాశాలపై ఉత్కంఠ


2లో

తుపాన్ నష్టంపై కేంద్రానికి చంద్రబాబు లేఖ!

తక్షణ సాయంగా నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి
మురసు తుపాన్‌తో రూ.1,919.59 కోట్ల నష్టం అంచనా


2లో

బాంబే హైకోర్టుకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్

బీఎస్ఈ, నటుడు అమితాబ్ బచ్చన్ నివాసం, రేస్‌కోర్స్ కూడా లక్ష్యంగా హెచ్చరికలు
అప్రమత్తమైన ముంబై పోలీసులు.. అనుమానితుడి కోసం దర్యాప్తు


2లో

దీపావళి వేడుకల్లో బాధ్యత మరవొద్దు..

- సుప్రీంకోర్టు కీలక సూచనలు


2లో

ప్రభుత్వ భూముల వేలానికి సర్కార్ సిద్ధం!

ఆదాయ వనరుల పెంపునకు భట్టి విక్రమార్క ఆదేశాలు



హైదరాబాద్, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్): రాష్ట్ర ఆదాయ వనరులను పెంచే లక్ష్యంతో ప్రభుత్వ భూముల వేలం, ల్యాండ్ పూలింగ్, పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియలను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో నిర్వహించిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ఆదాయ సమీకరణపై సమీక్షించారు. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో ల్యాండ్ పూలింగ్‌కు అనువైన భూములను గుర్తించాలని సూచించారు. అజామాబాద్, బాలానగర్, హఫీజ్‌పేట పారిశ్రామిక ప్రాంతాల్లో భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. హెచ్ఎండీఏ, టీజీఐఐసీ ఆధీనంలోని వేలానికి అనువైన భూములను గుర్తించి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. వేలానికి సిద్ధంగా ఉన్న భూములు, ప్లాట్ల వివరాలతో వచ్చే వారంలోగా కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములు, లేఅవుట్లు, ప్లాట్ల వివరాలను ఒకే వేదికపై అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక డిజిటల్ డ్యాష్ బోర్డు ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. ప్రభుత్వ ఆస్తులను మిగతా2లో...



గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఎస్టీ కమిషన్ ఉండాలి!

- సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి
- ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక కమిషన్ల ఏర్పాటును స్వాగతించిన కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్): తెలంగాణలో ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్వాగతించారు. తమ పార్టీ చేసిన డిమాండ్‌కు ప్రభుత్వం స్పందించి ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఎస్సీ, ఎస్టీలకు ఉమ్మడి కమిషన్ ఏర్పాటు

మిగతా2లో...

పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం!

సాగునీటి రంగంలో చరిత్రలో నిలిచిపోయేలా పనులు
డిండి ఎత్తిపోతల పథకం పనులు వేగవంతం.. పలు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, చెక్‌డ్యామ్‌లకు మంజూరు
మిర్యాలగూడలో రూ.33 కోట్లతో నిర్మించిన 560 డబుల్ బెడ్‌రూం ఇళ్ల ప్రారంభోత్సవం



మిర్యాలగూడ,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందిస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి రంగంలో చరిత్రలో నిలిచిపోయేలా ప్రాజెక్టుల నిర్మాణం, కాల్వల

మిగతా2లో...

ఓటర్లకు మరో అవకాశం!

న్యూఢిల్లీ,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్): ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైన అర్హులైన ఓటర్లకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. గైర్హాజరు, వలస, మరణం, నకిలీ ఓటర్లుగా గుర్తించి జాబితా నుంచి తొలగించిన వారికి తుది జాబితాలో పేరు చేర్చుకునేందుకు అవకాశం కల్పిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది.ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, తెలంగాణ, నాగాలాండ్ రాష్ట్రాలకు ఈ ఆదేశాలు వర్తిస్తాయి. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చూడటంతోపాటు నకిలీ ఓటర్ల నమోదు జరగకుండా పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘం అధికారులను ఆదేశించింది.గణన పత్రాలు అందినప్పటికీ తిరిగి సమర్పించకపోవడంతో ముసాయిదా జాబితాలో పేరు చేరని వారు మళ్లీ గణన పత్రాలను సమర్పించవచ్చు. గతంలో ఉన్న నివాసంలోనే ఉంటున్నవారు ఆలస్యానికి కారణాన్ని వివరిస్తూ ప్రకటనతో పాటు గణన పత్రం అందించాలి. రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మార్చుకున్నవారు ఫారం-8 సమర్పించాల్సిన అవసరం లేదు. కొత్త చిరునామా, అసెంబ్లీ నియోజకవర్గ వివరాలతో అనుబంధం-సి ప్రకటన, చిరునామా ధ్రువీకరణ పత్రంతో గణన పత్రాన్ని సమర్పించాలి.ఇప్పటికే కొత్త ఓటు నమోదు కోసం ఫారం-6 సమర్పించిన వారు మళ్లీ గణన పత్రం, ప్రకటన ఇవ్వాల్సిన అవసరం లేదని ఈసీ స్పష్టం చేసింది. సంబంధిత ఓటర్లను గుర్తించి సంప్రదించేందుకు బూత్ స్థాయి అధికారులు రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లతో సమన్వయం చేసుకోవాలని సూచించింది. ఇంటింటికీ వెళ్లడంతోపాటు పొరుగువారు, కుటుంబ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘాల ద్వారా వివరాలు సేకరించాలని ఆదేశించింది.

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

విశాఖపట్నం, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):
బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. 11న ఆగ్నేయ బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న అండమాన్ సముద్ర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో నవంబరు 13 నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుందని అంచనా వేసింది. అనంతరం అది పశ్చిమ వాయవ్య దిశగా పయనించి 15వ తేదీ నాటికి నైరుతి బంగాళాఖాతంలోకి ప్రవేశించే అవకాశం ఉందని పేర్కొంది.అయితే అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారుతుందా? తమిళనాడు తీరం వైపు పయనిస్తుందా? అన్న అంశాలపై ప్రస్తుతం స్పష్టత లేదని వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని వాతావరణ నమూనాలు 15వ తేదీ నాటికి వాయుగుండంగా బలపడే అవకాశాన్ని సూచిస్తున్నప్పటికీ, దాని తీవ్రత, దిశపై మరికొన్ని రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అధికారులు ఈ వ్యవస్థ కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నారు.

దీపావళి వేడుకల్లో బాధ్యత మరవొద్దు..

న్యూఢిల్లీ,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్): ఢిల్లీతోపాటు పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కాలుష్య నియంత్రణకు తక్షణ, మధ్యకాలిక, దీర్ఘకాలిక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. వాహనాల నుంచి వెలువడే పొగ కాలుష్యానికి ప్రధాన కారణమని పేర్కొంది.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం ఈ అంశంపై విచారణ చేపట్టింది. ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ 400కు చేరువ కావడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీతోపాటు ఘజియాబాద్, గురుగ్రామ్, ఫరీదాబాద్, గ్రేటర్ నోయిడా నుంచి పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, ప్రజా రవాణాను బలోపేతం చేయాలని సూచించింది.పంట వ్యర్థాలను తగులబెట్టకుండా రైతులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని, వాటి కొనుగోలు ధరను ముందుగానే ప్రకటించాలని కేంద్రానికి తెలిపింది. గ్రామ పంచాయతీల ద్వారా సేకరణ, నిల్వ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించింది.కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. పారిశ్రామిక ఉద్గారాలు, వాహన కాలుష్యం, నిర్మాణ వ్యర్థాలు, రోడ్ల దుమ్ము, పంట వ్యర్థాల దహనంపై చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గురువారం ఢిల్లీ కాలుష్యంలో పంట వ్యర్థాల దహనం వాటా 14 శాతంగా ఉందని వెల్లడించారు.పాఠశాలల మూసివేత, ఆన్‌లైన్ తరగతుల నిర్వహణపై నిపుణుల అభిప్రాయాల ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని సుప్రీంకోర్టు తెలిపింది. తదుపరి విచారణను నవంబర్ 16కు వాయిదా వేసింది. శుక్రవారం ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ 391గా నమోదైంది. రోహిణిలో అత్యధికంగా 475గా నమోదుకాగా, ఐఐటీ ఢిల్లీ ప్రాంతంలో 472గా నమోదైంది.

బాంబే హైకోర్టుకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్

ముంబై,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్): బాంబే హైకోర్టుకు బాంబు బెదిరింపులతో కూడిన ఈ-మెయిల్ రావడంతో ముంబైలో భద్రతా ఆందోళన నెలకొంది. శుక్రవారం వచ్చిన ఈ సందేశంలో బాంబే హైకోర్టుతోపాటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), వర్లీ రేస్‌కోర్స్, బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ నివాసమైన 'జల్సా'ను పేల్చివేస్తామని హెచ్చరించినట్లు పోలీసులు వెల్లడించారు.ఈ-మెయిల్ అందిన వెంటనే ముంబై పోలీసులు, బాంబు గుర్తింపు, నిర్వీర్య బృందాలు, భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఆయా ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఎలాంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు లభించలేదని పోలీసులు తెలిపారు. ఈ బెదిరింపులు కేవలం భయపెట్టేందుకే చేసినవా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు.ఈ-మెయిల్ పంపిన వ్యక్తి వివరాలు తెలుసుకునేందుకు సైబర్ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. సందేశం పంపిన వారి ఐపీ చిరునామాను గుర్తించే పనిలో ఉన్నారు. ఇటీవల మహారాష్ట్రలోని పలు న్యాయస్థానాలకు కూడా ఇలాంటి బెదిరింపు సందేశాలు రావడంతో తాజా ఘటనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

ప్రభుత్వ భూముల వేలానికి సర్కార్ సిద్ధం!

(మొదటి పేజీ తరువాయి)

సమర్థంగా వినియోగించుకుంటూ పారదర్శకంగా ఆదాయం పెంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కొడంగల్ అభివృద్ధికి రూ.9,100 కోట్లు!

(మొదటి పేజీ తరువాయి)

కొడంగల్‌లో రూ.123 కోట్లతో వ్యవసాయ కళాశాల, రూ.118.80 కోట్లతో పది తెలంగాణ పబ్లిక్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నారు. కొడంగల్, కోస్గి, మద్దూరులో ఆధునిక బస్టాండ్ల నిర్మాణంతో పాటు నైపుణ్యాభివృద్ధి కేంద్రం, సమీకృత కార్యాలయ సముదాయాన్ని నిర్మించనున్నారు. లగచర్ల పారిశ్రామిక కారిడార్‌లో రూ.81 కోట్లతో పామాయిల్ పరిశ్రమ ఏర్పాటు చేయనున్నారు.పర్యటనలో భాగంగా హకీంపేటలో రైతుమేళా, పారిశ్రామిక ప్రదర్శనను సీఎం ప్రారంభించనున్నారు. పారిశ్రామికవేత్తలు, రైతులతో సమావేశమై అభివృద్ధి ప్రణాళికలపై చర్చించనున్నారు. నవంబరు 9న హకీంపేటలో నిర్వహించే భారీ రైతు బహిరంగ సభకు సుమారు 50 వేల మంది రైతులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పర్యటనతో కొడంగల్ ప్రాంతంలో అభివృద్ధి పనులకు మరింత ఊతం లభించనుంది.

నేడే పరిషత్ ఎన్నికల ఓట్ల లెక్కింపు!

విజయవాడ,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడే జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా శనివారం ఉదయం 8 గంటలకు 365 కేంద్రాల్లో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇందుకోసం రాష్ట్ర ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. మొత్తం 9,062 కౌంటింగ్ బల్లలను సిద్ధం చేయగా, 11,002 మంది పర్యవేక్షకులు, 28,692 మంది కౌంటింగ్ సహాయకులు, ఇతర సిబ్బందిని నియమించారు. **తొలుత పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు** కౌంటింగ్ ప్రక్రియలో ముందుగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారు. అనంతరం అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ పెట్టెలను తెరిచి ఓట్ల లెక్కింపు చేపడతారు. ఎంపీటీసీ ఎన్నికలకు ఉపయోగించిన గులాబీ రంగు బ్యాలెట్ పత్రాలు, జడ్పీటీసీ ఎన్నికలకు ఉపయోగించిన తెలుపు రంగు బ్యాలెట్ పత్రాలను వేర్వేరుగా విభజి స్తారు. వాటిని 25 చొప్పున కట్టలుగా తయారు చేసి, విడివిడిగా కలిపిన తర్వాత లెక్కిస్తారు. మొత్తం బల్లల్లో సగం జడ్పీటీసీ, మిగిలిన సగం ఎంపీటీసీ ఓట్ల లెక్కిం పునకు కేటాయించారు. ఒక్కో బల్లపై ప్రతి విడతలో వెయ్యి బ్యాలెట్లను లెక్కించనున్నారు. **70.72 శాతం పోలింగ్ నమోదు** నవంబరు 5న రాష్ట్రవ్యాప్తంగా 577 జడ్పీటీసీ, 7,707 ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 70.72 శాతం ఓటింగ్ నమోదైంది. 2021లో జరిగిన గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి 9.81 శాతం అధికంగా పోలింగ్ నమోదైనట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. విశాఖపట్నం జిల్లాలో అత్యధికంగా 82.51 శాతం, అల్లూరి సీతారామరాజు జిల్లాలో అత్యల్పంగా 62.01 శాతం ఓటింగ్ నమోదైంది. మరోవైపు 77 జడ్పీటీసీ, 2,051 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. **రీపోలింగ్ కూడా పూర్తి** మురసు తుపాను ప్రభావంతో తూర్పుగో దావరి జిల్లాలోని గోపాలపురం, ఏలూరు జిల్లాలోని బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, పోలవరం, వేలేరుపాడు మండలాల్లో వాయిదా పడిన పోలింగ్‌ను నవంబరు 6న నిర్వహించారు. అలాగే అనంతపురం, కర్నూలు, శ్రీకాకుళం, మార్కాపురం, పల్నాడు జిల్లాల్లోని ఏడు పోలింగ్ కేంద్రాల్లో వివిధ కారణాలతో తిరిగి పోలింగ్ నిర్వహించారు. ఈ ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో నేడు ఓట్ల లెక్కింపునకు అధికారులు సిద్ధమయ్యారు. **కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రత** ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 19,885 మంది పోలీసులతో మూడు అంచెల భద్రత ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, సమస్యా త్మక ప్రాంతాల్లో డ్రోన్లు, పోలీసుల శరీరాలకు అమర్చిన కెమెరాలతో నిఘా కొనసాగించనున్నారు. బ్యాలెట్ పెట్టెలను స్ట్రాంగ్ రూముల నుంచి కౌంటింగ్ కేంద్రాల కు భారీ భద్రత మధ్య తరలించారు. **మధ్యాహ్నం నుంచి ఫలితాలపై ఉత్కంఠ** బ్యాలెట్ పత్రాలతో ఓట్ల లెక్కింపు జరగనున్నందున ఫలితాలు విడతలవారీగా వెలువడనున్నాయి. మధ్యాహ్నం నుంచి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఎంపీటీసీ ఫలితాలు ముందుగా, జడ్పీటీసీ ఫలితాలు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందని అంచనా. రాత్రి వరకు కొన్ని స్థానాల ఫలితాలు వెలువడే అవకాశముంది. వేలాది మంది అభ్యర్థుల రాజకీయ భవితవ్యాన్ని తేల్చ నున్న ఈ కౌంటింగ్‌పై రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.

తుపాన్ నష్టంపై కేంద్రానికి చంద్రబాబు లేఖ!

అమరావతి,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్): వరుస తుపాన్లతో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు తక్షణ ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు లేఖ రాశారు. మురసు తుపాన్ కారణంగా రాష్ట్రానికి ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.1,919.59 కోట్ల నష్టం వాటిల్లిందని వివరించారు. అక్టోబరు 27న వచ్చిన అర్నబ్ తుపాన్ నష్టం నుంచి రాష్ట్రం కోలుకోకముందే మరో తుపాన్ విరుచుకుపడటంతో రైతులు, మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.**1.86 లక్షల మంది రైతులకు నష్టం**మురసు తుపాన్ ప్రభావంతో 1,43,122 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని, 1,86,063 మంది రైతులు నష్టపోయారని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి రూ.874.96 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. ఉద్యాన పంటలు 6,504.38 హెక్టార్లలో దెబ్బతినగా, 12,178 మంది రైతులకు నష్టం జరిగింది. ఈ రంగంలో రూ.337.10 కోట్ల నష్టం అంచనా వేశారు.**అనేక రంగాలపై తుపాన్ ప్రభావం**పశు సంవర్ధక, ఆక్వా, గృహ నిర్మాణం, సాగునీరు, విద్యుత్, పంచాయతీరాజ్, విద్య, వైద్య రంగాల్లోనూ భారీ నష్టం జరిగినట్లు కేంద్రానికి వివరించారు. వరద నీరు తగ్గిన తర్వాత పూర్తిస్థాయి నష్టం అంచనా వేస్తామని, 15 రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పిస్తామని తెలిపారు. రైతులు, మత్స్యకారులు, ఇళ్లు దెబ్బతిన్న కుటుంబాలకు తక్షణ సహాయం అందించడంతో పాటు దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణకు కేంద్రం నిధులు విడుదల చేయాలని కోరారు.**ప్రజలకు అండగా ప్రభుత్వం** తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చంద్రబాబు తెలిపారు. విద్యుత్ సరఫరా, రహదారులు, ఇతర అత్యవసర సేవలను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కేంద్రం నుంచి తక్షణ ఆర్థిక సాయం అందితే బాధితులకు ఉపశమనం కలగడంతో పాటు రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు వీలవుతుందని లేఖలో వివరించారు.

గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఎస్టీ కమిషన్ ఉండాలి!

(మొదటి పేజీ తరువాయి)

చేయడంతో రెండు వర్గాల సమస్యలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని అభిప్రాయపడ్డారు. ఎస్సీలు ఎదుర్కొంటున్న అణచివేత, దౌర్జన్యాలు ఒకవైపు ఉంటే.. ఆదివాసీలు, గిరిజనులు అడవుల నుంచి దూరమయ్యే పరిస్థితులు మరోవైపు ఉన్నాయని అన్నారు. జల్‌జంగల్‌జమీన్‌పై గిరిజనుల హక్కులకు ముప్పు ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు కానున్న ఎస్టీ కమిషన్ గిరిజనుల ఆకాంక్షలకు ప్రతీకగా నిలవాలని కవిత సూచించారు. గిరిజనుల హక్కుల పరిరక్షణతో పాటు వారి ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.
గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి పరిష్కరించేలా కమిషన్ పనిచేయాలని పేర్కొన్నారు. కాగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన నవంబరు 5న జరిగిన కేబినెట్ సమావేశంలో ఉమ్మడి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రద్దు చేసి రెండు ప్రత్యేక కమిషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 2003 చట్టాన్ని రద్దు చేసి, 2026లో కొత్త చట్టాలు తీసుకురావడానికి ముసాయిదా ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపారు. ఒక్కో కమిషన్‌లో చైర్మన్‌తో పాటు ఐదుగురు సభ్యులు ఉండనున్నారు.

పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం!

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి పనులను చేపడుతోందని తెలిపారు. శు క్రవారం మిర్యాలగూడలోని గుమస్తా కాలనీలో రూ.33 కోట్ల వ్యయంతో నిర్మించిన 560 డబుల్ బెడ్‌రూం ఇళ్లను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలోని బస్వాపూర్, ధర్మారెడ్డికాల్వ, పిలాయిపల్లి ప్రాజెక్టులతో పాటు మిర్యాలగూడలోని తోపుచర్ల, కేశవాపురం, కొండ్రపోలు, దున్నపోతులగండి ఎత్తిపో తల పథకాల పనులను పూర్తి చేస్తామని ప్రకటించారు. దామ రచర్లలోని శాంతినగర్, వేము లపల్లిలోని రావులపెంట వాగులపై చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వజీరాబాద్ ప్రధాన కాల్వ లైనింగ్ పనులను కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడు తూ డబుల్ బెడ్‌రూం ఇళ్లను పూర్తిస్థాయిలో లబ్ధిదారు లకు అందజేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యా ప్తంగా అసంపూర్తిగా ఉన్న 3,600 డబుల్ బెడ్‌రూం ఇళ్లలో మిగిలిన వెయ్యి ఇళ్ల నిర్మాణా లను పూర్తి చేసి పేదలకు అందించాలని సూచించారు.

అక్రమ ఐవీఎఫ్ కేంద్రాలపై ఉక్కుపాదం!

నిబంధనలు ఉల్లంఘిస్తే
శాశ్వతంగా రిజిస్ట్రేషన్లు రద్దు
అక్రమ అండాల సేకరణ ముఠాతో
సంబంధాలున్న కేంద్రాలపై సమగ్ర విచారణ
బాధ్యులైన వైద్యుల లైసెన్సుల రద్దుకూ
చర్యలు: మంత్రి దామోదర్ రాజనర్సింహ



హైదరాబాద్,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్): సంతానలేమితో బాధపడుతున్న దంపతులను లక్ష్యంగా చేసుకుని ఐవీఎఫ్ కేంద్రాల ముసుగులో జరుగుతున్న అక్రమాలు, దోపిడీకి అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ప్రైవేట్ ఐవీఎఫ్ కేంద్రాల రిజిస్ట్రేషన్లను శాశ్వతంగా రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. కోఠిలోని టీజీఎంఎస్ఐడీసీ కార్యాలయంలో ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఇటీవల వెలుగులోకి వచ్చిన అండాల అక్రమ సేకరణ వ్యవహారంపై చర్చించారు. ఈ అక్రమాలతో సంబంధం ఉన్న వ్యక్తులు, సంస్థలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అక్రమాల్లో భాగస్వాములైన వైద్యుల లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేసే అంశంపై రాష్ట్ర, జాతీయ వైద్య మండళ్లతో సంప్రదింపులు జరపాలని సూచించారు. పోలీసుల దర్యాప్తునకు ఆరోగ్యశాఖ అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆదేశించారు. సరోగసీ, సహాయక పునరుత్పత్తి సాంకేతికత (ఏఆర్‌టీ) చట్టాలను మరింత పటిష్ఠంగా అమలు చేసేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి, కేంద్ర చట్టాల పరిధిలో అదనపు నియంత్రణ చర్యలు చేపట్టే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.ప్రైవేట్ ఐవీఎఫ్ కేంద్రాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, అవసరమైనప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఐవీఎఫ్ చికిత్సలో వినియోగించే మందుల తయారీ నుంచి విక్రయాల వరకు డ్రగ్ కంట్రోల్ అధికారులు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. చికిత్స పేరుతో దంపతులపై అనవసర ఆర్థిక భారం మోపడం, వారిని మోసం చేయడం సహించబోమని హెచ్చరించారు. గతంలో సృష్టి ఫెర్టిలిటీ కేంద్రంలో జరిగిన అక్రమాలను అరికట్టినట్లుగానే, తాజాగా అండాల అక్రమ సేకరణ ముఠా వ్యవహారంలోనూ కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. మరోవైపు సామాన్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ రంగంలో ఐవీఎఫ్ సేవలను మరింత విస్తరించాలని ఆదేశించారు.

కాకతీయ కళాశాలలో ఎన్ఏటీఎస్ అవగాహన, నమోదు కార్యక్రమం

హనుమకొండ: నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్): కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), హనుమకొండలో కళాశాల నియామకాల విభాగం, అప్రెంటిస్‌షిప్ కోర్సుల సమన్వయకర్తల ఆధ్వర్యంలో శిక్షణా మండలి దక్షిణ ప్రాంత సహకారంతో జాతీయ అప్రెంటిస్‌షిప్ శిక్షణ పథకంపై అవగాహన, నమోదు కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలోని జీవశాస్త్ర విభాగ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గది విద్యతో పాటు పరిశ్రమల్లో ప్రత్యక్ష శిక్షణ, ఆచరణాత్మక అనుభవం విద్యార్థులకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అప్రెంటిస్‌షిప్ అవకాశాలను సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు.శిక్షణా మండలి దక్షిణ ప్రాంత సమన్వయ అధికారి కె. భరత్ కుమార్ పథకం లక్ష్యాలు, ప్రయోజనాలు, ఉద్యోగ అవకాశాలు, నమోదు విధానం, అవసరమైన పత్రాల గురించి



వివరించారు. పరిశ్రమల్లో ప్రత్యక్ష శిక్షణ ద్వారా వృత్తి నైపుణ్యాలు, పని అనుభవం పొందవచ్చని తెలిపారు. కళాశాల నియామకాల అధికారి డా. ఎ. అనిల్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన విద్యార్థులందరూ ఈ పథకంలో నమోదు చేసుకొని శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపప్రిన్సిపాళ్లు డా. రజని లత, ప్రొఫెసర్ డి. రాజశేఖర్, ప్రొఫెసర్ శ్రీనాథ్, కోర్సుల సమన్వయకర్తలు డా. శివనాగ, డా. ఎం.డి. యాకూబ్, డా. పల్లవి, డా. ఉమాదేవి, డా. జయకర్,



డా. శ్రీకాంత్, పి. సాగర్, గంగిశెట్టి, బి. శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులకు అప్రెంటిస్‌షిప్ అవకాశాలపై అవగాహన కల్పించడం, నమోదు ప్రక్రియను ప్రోత్సహించడం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యవంతులైన యువతను తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

- కందుకూరులో సింధు హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరం
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య





వేంసూరు, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :మండల పరిధిలో కందుకూరు గ్రామంలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో సింధు హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ప్రారంభోత్సవ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మట్ట రాగమై దయానంద్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి తో కలసి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి సింధు హాస్పిటల్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

లైఫ్ సైన్సెస్‌తో అంతర్జాతీయ కెరీర్‌కు బాటలు..



ఆస్ట్రేలియా క్లినికల్ ట్రయల్స్ నిపుణుడితో విద్యార్థులకు అవగాహన సదస్సు

హనుమకొండ, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), హనుమకొండలో శుక్రవారం బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో లైఫ్ సైన్సెస్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ రామ్సే హెల్త్ కేర్ సంస్థ క్లినికల్ ట్రయల్స్ స్పెషలిస్ట్ డాక్టర్ అరుణ్ జి. ముఖ్య వక్తగా పాల్గొని, క్లినికల్



ట్రయల్స్, క్లినికల్ రీసెర్చ్, ఫార్మాస్యూటికల్ రంగాల్లో అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలు, పరిశ్రమల అవసరాలు, నైపుణ్యాభివృద్ధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల సందేహాలకు సమాధానాలిస్తూ కెరీర్ పరమైన విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, కార్యక్రమ నిర్వహణ కార్యదర్శిగా వ్యవహరించిన బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ కిషోర్ కుమార్ కార్యక్రమ రూపకల్పన, సమన్వయం, అంతర్జాతీయ నిపుణుడిని ఆహ్వానించడంలో కీలక పాత్ర పోషించారు. బయోటెక్నాలజీ అధ్యాపకుడు జి. రఘు కార్యక్రమ నిర్వహణలో సహకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజనీలత, శ్రీ రఘు, జువాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ గౌరి, బోటనీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఈ. కోమల, మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ పి. పల్లవి, పూర్వ విద్యార్థుల సమన్వయకర్త డాక్టర్ సమ్మయ్య, అధ్యాపకులు మహే ందర్, రాజయ్య, స్వామి, రమేష్, గాంధీ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు అంతర్జాతీయ కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

అమరవీరుల ఆశయాల సాధనకు అంకితమవుదాం

- పీడిత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఐక్యంగా పోరాడాలి: పీఓడబ్ల్యూ (విముక్తి) కన్వీనర్ గడిపే సునీత- జవహర్ నగర్ డంపింగ్ యార్డు ముప్పును ముందుగానే గుర్తించి పోరాడిన తొలి శ్రామిక మహిళా నాయకురాలు బండి రమణక్క: ఐఎఫ్‌టీయూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి - తుమ్మరాణి అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సభ





జవహర్ నగర్, నవంబర్ 6 (పి.సి.డబ్ల్యూ న్యూస్): అమరవీరులు ఆశించిన లక్ష్యాలను, జైలు సహచరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పీఓడబ్ల్యూ (విముక్తి) రెండు తెలుగు రాష్ట్రాల కన్వీనర్ గడిపే సునీత పిలుపునిచ్చారు. పీడిత ప్రజల ఆకాంక్షల సాధనకు ఐక్యంగా పోరాడాలని అన్నారు. చంద్రపుల్లారెడ్డి పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 1 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం జవహర్ నగర్ దళిత సంక్షేమ భవనంలో తుమ్మరాణి అధ్యక్షతన సంస్మరణ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా గడిపే సునీత మాట్లాడుతూ అమరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారు ఆశించిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. ఐఎఫ్‌టీయూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి మాట్లాడుతూ జవహర్ నగర్ డంపింగ్ యార్డు ముప్పును ముందుగానే గుర్తించి ప్రజల కోసం పోరాడిన తొలి శ్రామిక మహిళా నాయకురాలు బండి రమణక్క అని కొనియాడారు.ఈ సందర్భంగా ప్రజా ఉద్యమాల్లో సేవలందించిన పలువురు నాయకుల త్యాగాలను స్మరించుకున్నారు. డంపింగ్ యార్డును తొలగించాలని, గబ్బిలాలపేటలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని, శ్మశానవాటికలకు 150 ఎకరాల భూమి కేటాయించాలని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదిం చింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ వేదికపై హైదరాబాద్ యువతి ప్రతిభ



శృతికి 'మిసెస్ ఇండియా యూనివర్స్ ఎర్త్2026' కిరీటం

సంగీత ఉపాధ్యాయురాలిగా ప్రస్థానం.. మోడలింగ్‌లో జాతీయ స్థాయి గుర్తింపు

హైదరాబాద్,నవంబర్ 06(పిసిడబ్ల్యూ న్యూస్): జైపూర్‌లో నిర్వహించిన 'దివాలిషియస్ మిసెస్ ఇండియా యూనివర్స్2026' అందాల పోటీల్లో హైదరాబాద్‌కు చెందిన శృతి జోయ్‌జోడే ప్రతిష్ఠాత్మక 'దివాలిషియస్ మిసెస్ ఇండియా యూనివర్స్ ఎర్త్2026' కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. హోటల్ గ్రాండ్ ఉనియారా వేదికగా జరిగిన ఈ పోటీల్లో తన ప్రతిభ, ఆత్మవిశ్వాసం, సమయస్ఫూర్తితో



న్యాయనిర్ణేతలను ఆకట్టుకుని విజేతగా నిలిచారు.దివాలిషియస్ గ్రూప్ ఆధ్వర్యంలో, మిసెస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ అనుబంధంతో ఈ పోటీలను నిర్వహించారు. వివాహిత మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు, మహిళా సాధికారత, వ్యక్తిగత వికాసం, సామాజిక సేవ, వృత్తిపరమైన ఎదుగుదలకు ప్రోత్సాహం కల్పించడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా మిసెస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ సీఈఓ నరేష్ మదాన్ మాట్లాడుతూ మహిళలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కల్పించడంతో పాటు, వారి ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, ప్రతిభను ప్రోత్సహించడమే సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పోటీల్లో రాజస్థాన్‌కు చెందిన డాక్టర్ సంగీతా శర్మ 'మిసెస్ ఇండియా యూనివర్స్2026' విజేతగా నిలిచారు. వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన వారికి కిరీటాలు, శాష్‌లు, ట్రోఫీలు, బహుమతులతో సత్కరించారు.**సంగీతం నుంచి మోడలింగ్ వరకు విజయప్రస్థానం**

ఆంధ్రప్రదేశ్‌లోని ఓ సాధారణ పట్టణంలో జన్మించి, ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తున్న శృతి జోయ్‌జోడే వృత్తిరీత్యా కర్ణాటక సంగీత ఉపాధ్యాయురాలు. సంగీత రంగంలో ఆమె చేసిన కృషికి గుర్తింపుగా 2025లో 'సౌత్ ఇండియా ఐకాన్ అవార్డు' అందుకున్నారు. అదే ఏడాది నిర్వహించిన 'మిసెస్ తెలంగాణ' పోటీల్లో మూడో స్థానాన్ని సాధించారు. ఆ అనుభవంతో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె, తక్కువ సమయంలోనే జాతీయ స్థాయి అందాల పోటీల్లో విజేతగా నిలిచి తన ప్రతిభను చాటుకున్నారు. **మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తా: శృతి**

తన విజయంపై శృతి జోయ్‌జోడే శుక్రవారం కాచిగూడలో మాట్లాడుతూ కర్ణాటక సంగీత ఉపాధ్యాయురాలిగా ప్రారంభమైన నా ప్రయాణం మోడలింగ్ రంగంలో జాతీయ స్థాయి గుర్తింపు పొందడం వరకు సాగడం ఎంతో ఆనందంగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో జన్మించి, హైదరాబాద్‌లో స్థిరపడిన నేను ఈ ప్రతిష్ఠాత్మక కిరీటాన్ని అందుకోవడం గర్వంగా భావిస్తున్నాను. ఈ విజయాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అంకితం చేస్తున్నాను. మహిళలు తమలోని ప్రతిభను గుర్తించి, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ తమ కలలను సాకారం చేసుకోవాలని కోరుకుంటున్నాను. నా ప్రయాణం మరింత మంది మహిళలకు స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నాను" అని తెలిపారు.

రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకార బ్యాంకుల తోడ్పాటు అభినందనీయం

- కందుకూరులో రైతులకు రుణాలు పంపిణీ చేసిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి దయానంద్





వేంసూరు, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :మండలంలో కందుకూరు గ్రామంలో ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఖమ్మం ఆధ్వర్యంలో కందుకూరు, మర్లపాడు, అడసార్లపాడు శాఖల ద్వారా రైతులకు రుణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు రుణాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులకు ఆర్థిక చేయూత అందిస్తూ వ్యవసాయ అభివృద్ధికి సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ.. రైతులకు సకాలంలో రుణాలు అందించడం ద్వారా వ్యవసాయ కార్యకలాపాలకు ఎంతో మేలు జరుగుతుందని, రైతుల ఆర్థిక పురోగతికి సహకార బ్యాంకులు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, బ్యాంకు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అక్షరంతో అధికారులను కదిలించి.. 250 మంది విద్యార్థులకు భద్రత



ఉప్పల్, నవంబర్ 6 (పి.సి.డబ్ల్యూ న్యూస్):నాచారం పాత గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రవేశ ద్వారం వద్ద గత 20 ఏళ్లుగా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యకు పరిష్కారం లభించింది. సుమారు 250 మంది విద్యార్థుల భద్రతకు ముప్పుగా మారిన ఈ సమస్యను సీనియర్ జర్నలిస్టు సురేష్ ఇడపాక తన ప్రత్యేక కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి శబ్దాలు, మెరుపులు, మంటలు రావడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది.కథనాలపై స్పందించిన విద్యుత్ శాఖ ఎస్ఈ పి. వెంకన్న చొరవతో అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌ను పాఠశాల ఆవరణ నుంచి మరో సురక్షిత ప్రాంతానికి తరలించారు. దీంతో 250 మంది విద్యార్థులకు ప్రమాదం తప్పింది.ఈ సందర్భంగా సీఈ పి.వి. రమేష్, ఎస్ఈ పి. వెంకన్న మాట్లాడుతూ ప్రజా సమస్యను గుర్తించి విద్యార్థుల భద్రత కోసం కృషి చేసిన సురేష్ ఇడపాక సేవలు అభినందనీయమని ప్రశంసించారు. సమాజ హితం కోసం ఇలాంటి జర్నలిజం కొనసాగించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాతో సురేష్ ఇడపాకను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ కె. సుబ్బారావు, ఏడీఈ కె. శ్రీనివాస్, ఏఈ బి. నాగరాజు, విద్యుత్ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈ నెల 10న 'చలో కలెక్టరేట్' ధర్నా

- ప్రజలు, కార్మికులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి: సీపీఐ



జవహర్ నగర్ నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న 'చలో కలెక్టరేట్' ధర్నాను ప్రజలు, కార్మికులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు నిమ్మల నరసింహులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలని, రైతులకు జరుగుతున్న అన్యాయాలను నిలిపివేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులకు, ప్రయోజనాలకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎల్‌నినో ప్రభావాన్ని సాకుగా చూపి ప్రజలపై అదనపు ఆర్థిక భారం మోపడం తగదని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 10న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, ఏఐటీయూసీ నాయకులు, మండల అధ్యక్షుడు అంబాల ఎల్లయ్య, పి. కిరణ్ కుమార్, ఆదర్శనగర్ శాఖ కార్యదర్శి డి. నాగేష్, గిరిప్రసాద్ నగర్ శాఖ సహాయ కార్యదర్శి కె. కురుమయ్య, సిహెచ్. ఎల్లయ్య, మహిళా సమాఖ్య నాయకురాలు కె. జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అక్షరంతో అధికారులను కదిలించి.. 250 మంది విద్యార్థులకు భద్రత



ఉప్పల్, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :నాచారం పాత గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద 20 ఏళ్లుగా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యకు పరిష్కారం లభించింది. సుమారు 250 మంది విద్యార్థుల భద్రతకు ముప్పుగా మారిన ఈ సమస్యను సీనియర్ జర్నలిస్టు సురేష్ ఇడపాక ప్రత్యేక కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు విద్యుత్ స్తంభాలు, తీగలు ప్రమాదకరంగా ఉండటంతో విద్యార్థుల భద్రతపై ఆందోళన నెలకొంది.కథనాలపై స్పందించిన విద్యుత్ శాఖ ఎస్ఈ పి. వెంకన్న చొరవతో అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌ను పాఠశాల ఆవరణ నుంచి మరో సురక్షిత ప్రాంతానికి తరలించారు. దీంతో సుమారు 250 మంది విద్యార్థులకు ప్రమాదం తప్పింది.ఈ సందర్భంగా సీఈ పి.వి. రమేష్, ఎస్ఈ పి. వెంకన్న మాట్లాడుతూ విద్యార్థుల భద్రత కోసం సురేష్ ఇడపాక చేసిన కృషి అభినందనీయమని ప్రశంసించారు. సమాజ హితం కోసం బాధ్యతాయుతమైన జర్నలిజం కొనసాగించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సురేష్ ఇడపాకను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ కె. సుబ్బారావు, ఏడీఈ కె. శ్రీనివాస్, ఏఈ బి. నాగరాజు, విద్యుత్ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సారు నా బాధ ఆలకించండి.

-పెన్షన్ దారుడు ఆవేదన

తొర్రూరు ప్రతినిధి,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలంలోని పటేల్ గూడెం గ్రామానికి చెందిన నాళ్ళ ఉప్పలయ్య తండ్రి పేరు మల్లయ్య అనే వ్యక్తి తన పెన్షన్ బుక్ ను నాంచారిమడూరు నుండి తొర్రూర్ కు వస్తున్న క్రమంలో ఆటోలో మర్చిపోవడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతినెల పెన్షన్ తీసుకున్న అనంతరం నాంచారి మడూరు పోస్ట్ ఆఫీస్ లో ప్రతినెల 500 రూపాయలు రికరింగ్ డిపాజిట్ గా జమ చేసుకుంటున్నారని బాధితులు తెలిపారు.తన జీవనాధారం పెన్షన్ పైనే ఆధారపడుతూ జీవిస్తున్నానని అందులో కొంత డబ్బులను పోస్ట్ ఆఫీస్ లో జమ చేసుకోవడం జరుగుతుందని పాస్ బుక్ కోల్పోవడంతో ఏమి చేయాలో అర్థం కాక తొర్రూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్కు లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకున్నానని అన్నారు. పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్ నెంబర్ 020096788650 గల కొత్త బుక్కును ఇప్పించగలరని తమరిని కోరుతున్నానని అన్నారు. పోస్ట్ ఆఫీస్ ద్వారా కొత్త బుక్ పొందుతేనే తిరిగి మళ్ళీ తను పెన్షన్ తీసుకోవడం జరుగుతుందని అలాగే జమ చేసుకున్న డబ్బులు కూడా తీసుకునే అవకాశం ఉంటుందని ఆవేదనతో పేర్కొన్నారు. ఇట్టి పాస్ బుక్ ను సబ్ ఇన్స్పెక్టర్ గా మీరు అందించే ఏర్పాటు చేయగలరని కోరుతున్నానని బాధితుడు తన ఆవేదనను వెళ్ళబుచ్చారు.

వరద బాధిత కుటుంబాలకు అండగా..!

మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య

ప్రతి కుటుంబానికి నిత్యావసర సరుకులు, రూ.5 వేల తక్షణ ఆర్థిక సాయం అందజేత.. ప్రభుత్వానికి రూ.50 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్









సత్తుపల్లి, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :సత్తుపల్లి పట్టణ శివారులోని కేసీఆర్ కాలనీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో ఆకస్మిక వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన పలు కుటుంబాలకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య అండగా నిలిచారు.వరద బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ఒక్కో కుటుంబానికి 10 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులతో పాటు దిండు దుప్పట్లు, పరుపులు అందజేశారు. అంతేకాకుండా ప్రతి కుటుంబానికి రూ.5 వేల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం అందించి బాధితులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సంద్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ఆకస్మిక వరదలతో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. ప్రతి బాధిత కుటుంబానికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేసీఆర్ కాలనీ పక్కనే ఉన్న లారీ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో వరదల కారణంగా సుమారు 70కి పైగా లారీల ఇంజిన్లు దెబ్బతిని తీవ్ర ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. లారీ యజమానులు కూడా భారీగా నష్టపోయారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. లారీ యజమానులకు కూడా తగిన పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వరదలతో నష్టపోయిన పేద కుటుంబాలు, లారీ యజమానులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించి న్యాయం చేయాలని సంద్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, షేక్ రఫీ వీరపనేని బాబి రాధిక, బెల్లంకొండ రాము, భాష, నరుకుల శ్రీను, అమరవారపు కృష్ణారావు, చాంద్ పాషా, అద్దంకి అనిల్, పర్వతనేని వేణు, వల్లభనేని పవన్, గుండ్ర రఘు, గాదె సురేష్, మేకల నరసింహారావు, నడ్డి ఆనందరావు, జొన్నలగడ్డ విజయ్, గంజి వెంకటేశ్వరరావు, అక్షింతలు చంటి, మరికంటి శీను, తడికిమల్ల ప్రకాష్ రావు, రామిశెట్టి కృష్ణ, క్లబ్ వెంకటేశ్వరరావు, మిద్దె శ్రీను, షేక్ బాబు, తదితరులు ఉన్నారు.

వరద ముప్పు నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- 2బీహెచ్‌కే ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్





కల్లూరు, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :వరద ప్రభావిత ప్రాంతాల్లో భవిష్యత్తులో ముంపు సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన నివారణ చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఐఏఎస్, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి, ముంపు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు.ఈ సందర్భంగా 2బీహెచ్‌కే గృహాల నిర్మాణ ప్రాంతాలను సందర్శించిన సబ్ కలెక్టర్, వరదల వల్ల ప్రభావితమైన లబ్ధిదారుల కుటుంబాలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వరదల సమయంలో ఎదురైన ఇబ్బందులు, ఇళ్లకు, నివాస ప్రాంతాలకు కలిగిన నష్టాలపై ఆరా తీశారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై బాధితుల అభిప్రాయాలను సేకరించారు. అనంతరం ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి ఆయా ప్రాంతాల్లో వరద నీటి ప్రవాహం, నీటి నిల్వలు, ముంపునకు గల కారణాలు, డ్రైనేజీ వ్యవస్థ, నీటి మళ్లింపు మార్గాలను పరిశీలించారు. భారీ వర్షాలు, వరదలు సంభవించినప్పుడు ప్రజలకు ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అవసరమైన ప్రణాళికలు రూపొందించి, పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశించారు.

రాష్ట్రస్థాయి రగ్బీ ఛాంపియన్లుగా ఖమ్మం బాలికలు





ఆరు మ్యాచ్‌ల్లోనూ ప్రత్యర్థులకు ఒక్క పాయింట్ ఇవ్వకుండా అజేయ విజయం

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్): ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఖమ్మం జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా బాలికా విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థినులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో సత్తా చాటారు. అస్మిత రాష్ట్రస్థాయి అండర్15 రగ్బీ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుని జిల్లాకు గర్వకారణంగా నిలిచారని జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరి సునీల్ కుమార్ రెడ్డి అన్నారు.నవంబర్ 3 నుంచి 5 వరకు సంగారెడ్డి జిల్లాలోని వాక్సెన్ యూనివర్సిటీ క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ పోటీల్లో ఖమ్మం అండర్15 బాలికల జట్టు ఆడిన ఆరు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించింది. నిజామాబాద్‌పై 300, యాదాద్రి భువనగిరిపై 150, జగిత్యాలపై 350, మేడ్చల్‌పై 200, మెదక్‌పై 200 పాయింట్లతో గెలిచింది. ఫైనల్‌లో నల్గొండ జట్టును 150తో ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. మొత్తం 135 పాయింట్లు సాధించి ప్రత్యర్థులకు ఒక్క పాయింట్ కూడా ఇవ్వకపోవడం విశేషం. అండర్18 విభాగంలోనూ ఖమ్మం బాలికలు తృతీయ స్థానం సాధించారు.శుక్రవారం ఖమ్మం చేరుకున్న క్రీడాకారిణులు సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడల అధికారి సునీల్ కుమార్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల క్రమశిక్షణ, సాధన, జట్టు సమన్వయం, ఆత్మవిశ్వాసం ఈ విజయానికి కారణమని అభినందించారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. **కోచ్ రఘు ప్రత్యేక కృషి**ఈ విజయాల వెనుక ఖమ్మం జిల్లా రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కోచ్ బి. రఘు కృషి కీలకమని పలువురు ప్రశంసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీల్లో చదువుతున్న పేద బాలికలకు సొంత ఖర్చులతో ఉచిత శిక్షణ అందించడంతో పాటు భోజనం, వసతి, క్రీడా దుస్తులు సమకూర్చుతున్నారు. గత ఏడాది 2025లోనూ ఖమ్మం జిల్లాకు చెందిన అండర్15, అండర్18 విభాగాల 12 మంది బాలికలు సౌత్‌జోన్ పోటీల్లో ఐదు రాష్ట్రాల జట్లతో తలపడి ద్వితీయ స్థానం సాధించారు.బాలికలకు మెరుగైన క్రీడా పరికరాలు, పోషకాహారం, ప్రయాణ, వసతి సదుపాయాలు కల్పించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాలని క్రీడాభిమానులు కోరుతున్నారు. ఖమ్మం బాలికల విజయం పేద విద్యార్థినులకు స్ఫూర్తిగా నిలుస్తోందని జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పారాచూట్ లీడర్‌ను కాదు.. నిరుద్యోగుల కన్నీళ్లు తెలిసిన వాడిని!

13 ఏళ్లుగా నిరుద్యోగుల మధ్యే నా ప్రయాణం..

ఎన్నికలప్పుడే సమస్యలు గుర్తుకొచ్చే వారికి పట్టభద్రులే బుద్ధి చెబుతారు!

కోట్ల లాభాల టర్నోవర్లు వాళ్లు చూస్తే.. నాలుగు గోడల మధ్య నిరుద్యోగుల కన్నీటి వ్యథలను చూశా

ప్రత్యర్థులపై మెండేం కిరణ్ కుమార్ నిప్పులు..

పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఘాటు వ్యాఖ్యలు





హన్మకొండ,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) : స్వలాభం కోసం ఎన్నికల సమయంలో ప్రత్యక్షమై పట్టభద్రుల ఓట్లు పొందాలని చూసే పారాచూట్ నాయకుడిని తాను కాదని, 13 ఏళ్లుగా నిరుద్యోగ యువత మధ్య ఉంటూ వారి సమస్యలు, ఆవేదనలు, కన్నీళ్లను ప్రత్యక్షంగా చూసిన వ్యక్తినని నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి మెండేం కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. కోట్ల రూపాయల లాభాలు, వ్యాపార టర్నోవర్లు సంపాదించే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు నిరుద్యోగుల కుటుంబాల్లోని కన్నీటి వ్యథలు కనిపించవని, ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తూ ఎన్నో ఆశలు, కలలతో జీవిస్తున్న యువత వేదన తనకు తెలుసని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యలు గుర్తుకొచ్చే నాయకులకు ఈసారి పట్టభద్రులే తమ ఓటుతో బుద్ధి చెబుతారని ఘాటుగా వ్యాఖ్యానించారు.హన్మకొండలోని గోకుల్ నగర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం మెండేం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం, ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది పట్టభద్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు ఎన్ఆర్ఐలుగా విదేశాల్లో ఉంటూ కోట్లాది రూపాయల సంపద కూడబెట్టుకుని, ఇప్పుడు ఆ ఆర్థిక బలాన్ని నిరుద్యోగుల ఆశలకు పెట్టుబడిగా వెదజల్లి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. తాను మాత్రం సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినని, నిరుద్యోగుల కష్టాలను, వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులను, ఉద్యోగం సాధించాలన్న వారి తపనను దగ్గరగా అర్థం చేసుకున్నానని తెలిపారు. నిరుద్యోగుల బాధలను కేవలం ప్రసంగాలకే పరిమితం చేయకుండా రైట్ చాయిస్ అకాడమీ ద్వారా వారి ఉద్యోగ కలలను నిజం చేసే దిశగా రేయింబవళ్ళు శ్రమించానని పేర్కొన్నారు. విదేశాల్లో సంపాదించిన కోట్ల రూపాయలతో నిరుద్యోగుల ఆశలను కొనలేరని, వారి జీవితాల్లో మార్పు తీసుకొచ్చే కార్యాచరణ, నిరంతర ప్రజా సంబంధాలే నాయకత్వానికి అసలైన కొలమానాలని స్పష్టం చేశారు. తన 13 ఏళ్ల ప్రయాణం పదవులు, రాజకీయ ప్రయోజనాల చుట్టూ తిరగలేదని, నిరుద్యోగుల సమస్యలు, వారి భవిష్యత్తు కోసమే సాగిందని అన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ కుటుంబాల బాధ్యతలు మోస్తున్న యువత మనోవేదనను ప్రత్యక్షంగా చూశానని, నాలుగు గోడల మధ్య వారు పడే కన్నీటి కష్టాలు తనకు తెలుసునని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే నిరుద్యోగుల సమస్యలను ప్రస్తావించి, ఆ తర్వాత వారిని విస్మరించే నాయకుల మాటలను పట్టభద్రులు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.పట్టభద్రుల ఎన్నికలు డబ్బు, ఆర్భాటాలు, రాజకీయ పలుకుబడికి వేదిక కాకూడదని, నిరుద్యోగుల భవిష్యత్తు, పట్టభద్రుల హక్కులు, ఉద్యోగ అవకాశాల కోసం నిరంతరం పనిచేసే నాయకత్వాన్ని గుర్తించాలని కిరణ్ కుమార్ కోరారు. ఈ సమ్మేళనంలో పట్టభద్రులతో ఆత్మీయంగా మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకోవడంతో పాటు, అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు కావాలనే లక్ష్యంతో ప్రత్యేక ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలాది మంది పట్టభద్రులు స్వచ్ఛందంగా పాల్గొనడంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమం లో నిరుద్యోగ జేఏసీ నేతలు చెర్రీ ప్రవీణ్, నవీన్ పట్నాయక్, బాలకోటి, మిత్ర, స్మార్ట్ ప్రవీణ్, శింబు, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు అభిరామ్, చందు, ఖజురో పాల్గొన్నారు.

భూ భారతి రీ సర్వేలో గ్రామ శివారు సరిహద్దుల గుర్తింపు


● కూనిపూర్, జలాల్‌పూర్ గ్రామాల్లో సర్వే ప్రక్రియను పరిశీలించిన తహసీల్దార్ ప్రశాంత్ కుమార్



వర్ని, నవంబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్): నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న భూ భారతి భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా వర్ని మండలంలోని కూనిపూర్, జలాల్‌పూర్ గ్రామాల శివారు సరిహద్దులను అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ ప్రశాంత్ కుమార్ క్షేత్రస్థాయిలో సర్వే పనులను పరిశీలించారు.గ్రామాల శివారు సరిహద్దుల గుర్తింపు, సర్వే పురోగతి, ఇప్పటివరకు చేపట్టిన పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పారదర్శకంగా, పకడ్బందీగా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. భూముల సరిహద్దుల గుర్తింపులో ఖచ్చితత్వం పాటిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూనిపూర్ గ్రామ సర్పంచ్ బోయిడి లక్ష్మణ్, మండల గిర్దావర్ శ్యామ్, గ్రామ పాలనాధికారి భీమేష్, సర్వేయర్ చంద్రయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం అభివృద్ధే లక్ష్యంగా కరుణాకర్ రెడ్డి ముందడుగు

- అధ్యక్ష పదవికి పోటీ.. ఒక్క అవకాశం కల్పించాలని సభ్యులకు విజ్ఞప్తి



గంగాధర నవంబర్ 6: (పిసిడబ్ల్యూ న్యూస్): కరీంనగర్ రెడ్డి సంఘం అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న బి. రెడ్డి కరుణాకర్ రెడ్డి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సంఘం సభ్యులను కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, సమాజ ఐక్యతే తన ప్రధాన లక్ష్యాలని తెలిపారు.ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని, సంఘ అభివృద్ధే తన ఆశయమని పేర్కొన్నారు. సంఘంలోని ప్రతి సభ్యుడికి తగిన గౌరవం కల్పించడంతో పాటు, సమాజ సేవను మాటలకే పరిమితం చేయకుండా ఆచరణలో చూపిస్తానని అన్నారు. సభ్యులందరినీ ఐక్యంగా ముందుకు తీసుకెళ్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సమాజ అభివృద్ధికి ఐక్యతే ప్రధాన బలమని, సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. తనకు ఒక్క అవకాశం కల్పించి అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని రెడ్డి సంఘం సభ్యులను సవినయంగా అభ్యర్థించారు.

దేవాపూర్ జిపిలో 2 వివో భవనాలకు భూమి పూజ చేసిన సర్పంచ్

-ముఖ్య అతిథులుగా పాల్గొన్న బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రత్నంసుకుమారి.

- ఆత్మ కమిటీ చైర్ పర్సన్ రౌతు సత్తయ్య.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) : మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం, దేవాపూర్ గ్రామపంచాయతీలో 2 వివో భవనాలకు భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ సిడాం రాందాస్ . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రత్నం సుకుమారిమరియు ఆత్మ కమిటీ చైర్ పర్సన్ రౌతు సత్తయ్య హాజరయ్యారు. దేవాపూర్ గ్రామపంచాయతీ లోని 11వవార్డు,12వ వార్డు లో వివో భవనాలకు శుక్రవారం భూమి పూజ చేయడం జరిగింది . ఈ సందర్భంగా రత్నం సుకుమారి ప్రసంగిస్తూ దేవాపూర్ గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ సీడం రామదాసు ఆధ్వర్యంలో రెండు వివో భవనాలకు భూమి పూజ చేయడం జరిగిందని గ్రామస్తులకు ఎవరికి ఇబ్బంది కలగకుండా భవనాలు నిర్మించడం ఎంతో శుభప్రదం అని అన్నారు. మరెన్నో కార్యక్రమాలు దేవాపూర్ లో జరుపుకోవాలని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకు వెళుతున్న గ్రామ సర్పంచ్ చేయడం రామదాసును గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పన్నాల మహేష్ , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ రత్నం ప్రదీప్ . దేవాపూర్ గ్రామ ఉపసర్పంచ్ గుండ అనసూయ వార్డు సభ్యులు మద్దిమడ సర్పంచ్ ఆడే దివ్య జంగు , ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ , ఏపీఎం రాజ్ కుమార్ , సీసీ రాజమల్లు , ఏ ఈ పి ఆర్ జగన్ , పంచాయితీ కార్యదర్శి కవిత , వివో లీడర్స్ ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు పుటుకం సాయి చరణ్



గంగాధర నవంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్): కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల కేంద్రానికి చెందిన పుటుకం సాయి చరణ్ జాతీయస్థాయి అండర్-19 క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు బిఆర్ఎస్ నాయకుడు పుటుకం రవీంద్రనాథ్ ఠాగూర్ శుక్రవారం తెలిపారు. మహబూబ్ నగర్ జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 క్రికెట్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించడంతోపాట ప్రతిభ కనబరచడంతో జాతీయ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ లో ఈనెల 10వ తేదీన జరగనున్న జాతీయ స్థాయి అండర్-19 క్రికెట్ పోటీల్లో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన పుటుకం సాయి చరణ్ ను గంగాధర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, గంగాధర మండల ప్రజలు అభినందించారు. ఇక్కడ క్రీడాకారులు కోచ్ గంట విజయ్, డి శ్రీనువాస్,ఉపేందర్, లవ కుమార్, ప్రణయ్, శ్రీనివాస్, వివేక్, హేమంత్, శ్రీకాంత్, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

రామప్ప శిల్పకళ.. నాటి సాంకేతిక నైపుణ్యానికి నిదర్శనం

- కాకతీయుల నిర్మాణ కౌశలం అద్భుతం: జయేశ్ రంజన్ ఐపిఎస్



ములుగు (రామప్ప), నవంబర్ 06 (పి.సి.డబ్ల్యూ న్యూస్):రామప్ప దేవాలయ శిల్పకళ, నిర్మాణ కౌశలం నాటి సాంకేతిక నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ అన్నారు. కాకతీయుల కాలం నాటి ఇంజినీరింగ్ పరిజ్ఞానం, ఆలయ నిర్మాణ పద్ధతులు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు.శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలోని ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనాతో కలిసి సందర్శించారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ అతిథులను శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా పర్యాటక మార్గదర్శి గోరంట్ల విజయ్ కుమార్ కాకతీయుల చరిత్ర, ఆలయ నిర్మాణ విశేషాలు, శిల్పకళా వైభవాన్ని వివరించారు. నీటిలో తేలియాడే ఇటుకలు, డోలరైట్, బసాల్ట్, ఇసుకరాయి వినియోగం, సాండ్‌బాక్స్ సాంకేతికత గురించి జయేశ్ రంజన్ ఆసక్తిగా తెలుసుకున్నారు. ఆలయంలోని శిల్పాలను పరిశీలిస్తూ వాటి ప్రత్యేకతలపై కలెక్టర్‌తో చర్చించారు.శిల్పి పేరుతో ఆలయం ప్రాచుర్యం పొందడం రామప్ప ప్రత్యేకతని, శిల్పాల్లో చరిత్ర, పురాణాలతో పాటు నాటి వస్త్రధారణ, కళలు, ఆటలు ప్రతిబింబించడం విశేషమని అన్నారు. ఆనాటి జీవన విధానం, కళా వైభవాన్ని భవిష్యత్ తరాలకు అందిస్తున్న ఈ వారసత్వ సంపద అమూల్యమైనదని ప్రశంసించారు.అనంతరం ప్రసాద్ పథకం కింద ఆలయ పరిసరాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, భక్తులు, పర్యాటకులకు కల్పిస్తున్న సదుపాయాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ గిరిబాబు, ఎంపీడీఓ రాజు, ఎస్సై రాజు, డిప్యూటీ రేంజ్ అధికారి మధుబాబు, ఆర్ఐ రమేష్, జీపీఓ సూరయ్య, పర్యాటక పోలీసులు, రెవెన్యూ, పోలీసు, అటవీ, పురావస్తు, దేవాదాయ, పర్యాటక శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

బండి.. కరీంనగర్ మహా పాదయాత్రకు నేనే వస్తా...

● చట్ పూజ తరువాత కరీంనగర్ వస్తా ● కరీంనగర్ శ్రేణుల జోష్ చూడాలని ఉంది ● కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో నితిన్ నబిన్ ● రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చ



కరీంనగర్ నవంబర్ 06(పిసిడబ్ల్యూ న్యూస్): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం న్యూఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై కాంగ్రెస్, ఇండీ కూటమి చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొడుతూ సర్ విషయంలో వాస్తవాలను ప్రజల ముందుంచేందుకు కరీంనగర్ లో చేపడుతున్న 'మహా పాదయాత్ర'కు తానే స్వయంగా వస్తానని ఈ సందర్భంగా బండి సంజయ్ కు నితిన్ నబీ చెప్పారు.వాస్తవానికి ఈనెల 5న కరీంనగర్ రావాల్సి ఉన్నప్పటికీ, ఇతర కార్యక్రమాల్లో బిజీగా ఉన్నందున రాలేకపోయానన్నారు. ఈసారి 'చట్ పూజ' అనంతరం తప్పకుండా కరీంనగర్ వచ్చి మహా పాదయాత్రలో పాల్గొంటానని చెప్పారు. కరీంనగర్ లో కాషాయ శ్రేణుల జోష్ ను చూస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణలో పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా నితిన్ నబిన్ బండి సంజయ్ తో చర్చించారు.

సీఎంఆర్ చెక్కుల పంపిణీ...



రామడుగు, నవంబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్): కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 25, స్మార్ట్ రేషన్ కార్డులను 50, ఇందిరమ్మ ఇండ్ల ప్రొజెక్టింగ్ లబ్ధిదారులకు 12 చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, సింగిల్ విండో చైర్మన్ కోల రమేష్ ఎంపీడీవో రాజేశ్వరి ఎమ్మార్వో రాజమల్లయ్య మురళి కృష్ణారెడ్డి,సర్పంచుల పోరం అధ్యక్షులు దావా అనంతరెడ్డి, మల్లేశం,, మొయిజ్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మర వేణి తిరుపతి మురళి కృష్ణారెడ్డి,సర్పంచుల పోరం అధ్యక్షులు దావా అనంతరెడ్డి, మల్లేశం,భవానిప్రవీణ్ ,మొయిస్, పంజాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకు జీవనోపాధుల కల్పనే లక్ష్యం

తాడ్వాయిలో వెయ్యి పేద కుటుంబాలకు ప్రభుత్వ అండ

రూ.33 వేల సహాయాన్ని ఆదాయ మార్గాలకే వినియోగించాలి: మంత్రి సీతక్క



తాడ్వాయి, నవంబర్ 06 (పి.సి.డబ్ల్యూ న్యూస్): పేద కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధులు కల్పించి, వారిని పేదరికం నుంచి బయటకు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.శుక్రవారం తాడ్వాయి రైతువేదికలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి జీవనోపాధుల కార్యక్రమానికి మంత్రి సీతక్క, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వివిధ పథకాల చెక్కులు అందజేశారు.మంత్రి మాట్లాడుతూ.. ప్రత్యేక సహాయం కోసం ఎంపిక చేసిన ఎనిమిది మండలాలో ములుగు నియోజకవర్గంలోని తాడ్వాయి, కన్నాయిగూడెం, గంగారం మండలాలు ఉన్నాయని తెలిపారు. తాడ్వాయిలో మహిళా సంఘాల ద్వారా గుర్తించిన వెయ్యి పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఒక్కో కుటుంబానికి అందిస్తున్న రూ.33 వేల సహాయాన్ని దుకాణాలు, ఇతర ఆదాయ మార్గాల ఏర్పాటుకు మాత్రమే వినియోగించాలని, వ్యక్తిగత ఖర్చులకు మళ్లించవద్దని సూచించారు. అర్హులైన కుటుంబాలకు ఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్లు, ఉపాధి హామీ జాబ్‌కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 86 మహిళా సంఘాలకు బ్యాంకు అనుసంధానం కింద రూ. 7 కోట్లు, తేనెటీగల పెంపకానికి రూ. 1.12 కోట్లు, జీవనోపాధుల కార్యక్రమం కింద రూ. 1.26 కోట్లు, సమగ్ర వ్యవసాయానికి రూ.40 లక్షలు, వెదురు పెంపకానికి రూ. 8.10 లక్షలు, పశుసంపద కార్యకలాపాలకు రూ. 3 లక్షలు, కాజా బటన్ మిషన్‌కు రూ. 1.80 లక్షలతోపాటు పిండి గిర్నీల నిర్వహణకు సంబంధించిన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ ఎం. సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఆప్తురాలి మృతి పట్ల సంతాపం..

● కుటుంబానికి సంఘం నాయకుల భరోసా ● మానవీయతను చాటుతూ ఇలాసాగరపు తులసమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం నాయకులు



ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) : ఆప్తులను కోల్పోయిన కుటుంబానికి కష్టకాలంలో అండగా నిలవడం, వారి దుఃఖాన్ని పంచుకోవడం మానవీయ విలువలకు నిదర్శనమని తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం నాయకులు చాటిచెప్పారు. శుక్రవారం కొనిజర్ల మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు ఇలాసాగరపు ప్రసాద్ నానమ్మ ఇలాసాగరపు తులసమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి సంఘం నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా తులసమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆప్యాయతను పంచిన పెద్దలను కోల్పోవడం కుటుంబానికి తీరని లోటని, ఇలాంటి విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మర్రి నరేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు శీలం బాలకృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చాపలమడుగు నాగేశ్వరరావుతో పాటు సంఘ సభ్యులు, పలువురు గ్రామీణ వైద్యులు పాల్గొన్నా రు.మృతురాలి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, ఇలాసాగరపు తులసమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని వారు ప్రార్థించారు. కష్టసమయంలో బాధిత కుటుంబం పక్కన నిలిచి సంఘీభావం తెలిపిన నాయకుల మానవీయ స్పందన పలువురి ప్రశంసలు అందుకుంది.

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లలో ఇప్పపువ్వు టీ

ఆదివాసీ మహిళల సంప్రదాయ ఉత్పత్తులకు ప్రోత్సాహం

అడవి సంపదతో ఆదాయ మార్గాలు.. మహిళలకు ఉపాధి అవకాశాలు: మంత్రి సీతక్క



తాడ్వాయి, నవంబర్ 06 (పి.సి.డబ్ల్యూ న్యూస్): ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లలో ఇప్పపువ్వు టీని అందుబాటులోకి తీసుకువచ్చి, ఆదివాసీ మహిళలు తయారు చేస్తున్న సంప్రదాయ ఉత్పత్తులకు విక్రయ అవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఇప్పపువ్వు టీ స్టాళ్ల ఏర్పాటు చేసుకునే మహిళలకు ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు.శుక్రవారం తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో ప్రధాన రహదారి వద్ద ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఇప్పపువ్వు టీ స్టాళ్లను మంత్రి ప్రారంభించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించి, టీని రుచి చూశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్థానికంగా లభించే ఇప్పపువ్వుతో టీ, లడ్డూలు, పొడి వంటి ఉత్పత్తులను తయారు చేసి విక్రయించడం ద్వారా ఆదివాసీ మహిళలకు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. అటవీ ఉత్పత్తులకు అదనపు విలువ జోడించే తయారీని ప్రోత్సహిస్తామన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో నడిచే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లకు ఇప్పపువ్వు ఉత్పత్తులను సరఫరా చేసే అవకాశం కల్పిస్తామని చెప్పారు. స్వయం సహాయక సంఘాల మహిళలు స్థానిక వనరులను వినియోగించుకొని వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆదివాసీ మహిళల సంప్రదాయ నైపుణ్యాలను స్థిరమైన ఆదాయ మార్గాలుగా మార్చేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం. సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, మండల అధ్యక్షుడు మంకిడి నరసింహస్వామి, పీఏసీఎస్ చైర్మన్ బొల్లు దేవేందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సంచార ముస్లింలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి: షేర్ అలీ...

- కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షకు కాంగ్రెస్ నాయకుల సంఘీభావం



కరీంనగర్,అక్టోబర్6(పిసిడబ్ల్యూ న్యూస్): సంచార ముస్లింలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట సంచార ముస్లిం రాష్ట్ర అధ్యక్షులు షేర్ అలీ, వర్కింగ్ ప్రెసిడెంట్ షబ్బీర్ ఆధ్వర్యంలో వారి బృందం రిలే నిరాహార దీక్ష చేపట్టింది.ఈ దీక్షకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి రహెమత్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మహమ్మద్ తాజుద్దీన్ దీక్షా శిబిరానికి చేరుకుని నిరాహార దీక్ష చేస్తున్న వారికి నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. సంచార ముస్లింల న్యాయమైన డిమాండ్లను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



స్నేహిత అమృత హస్తం సేవాసమితి భవన నిర్మాణానికి రూ.68 వేల పెయింటింగ్ సామాగ్రి వితరణ

దాతల సహకారం స్ఫూర్తిదాయకం: సేవాసమితి అధ్యక్షులు రాజు

సామాగ్రిని అందజేసిన మోదుపల్లి వెంకటప్రసాద్



పులివెందుల నవంబర్ 06 (పి.సి.డబ్ల్యూ న్యూస్): సామాజిక సేవే పరమావధిగా పనిచేస్తున్న 'స్నేహిత అమృత హస్తం సేవాసమితి' నూతన భవన నిర్మాణానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని సేవాసమితి అధ్యక్షులు రాజు పేర్కొన్నారు.లింగాల మండలం పార్నపల్లి గ్రామానికి చెందిన వ్యాపారవేత్త,మణికంఠ ఫర్టిలైజర్స్ అధినేత మోదుపల్లి వెంకటప్రసాద్ సేవాభావంతో ముందుకు వచ్చి సుమారు రూ.68 వేల విలువైన పెయింటింగ్ సామాగ్రిని వితరణగా అందజేశారు.పులివెందుల పట్టణంలోని జగనన్న కాలనీ మార్గంలో (100 అడుగుల రోడ్డు) నిర్మిస్తున్న సేవాసమితి నూతన భవన గ్రౌండ్ ఫ్లోర్ పెయింటింగ్ పనుల కోసం ఈ సామాగ్రిని శుక్రవారం స్వయంగా భవన ప్రాంగణంలో అధ్యక్షులు రాజుకు అందజేశారు.ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ 2010లో ప్రారంభమైన తమ సంస్థ ద్వారా గ్రామీణ విద్యార్థులకు ఉచిత విద్యాబోధన, నేత్రదాన అవగాహన,నేత్ర సేకరణ,యువతకు ఉపాధి నైపుణ్య శిక్షణ వంటి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నూతన భవనం పూర్తయితే ఈ సేవలన్నీ మరింత విస్తృతంగా ప్రజలకు అందుబాటులోకి వస్తాయని వివరించారు. ప్రజోపయోగ భవన నిర్మాణానికి తోడ్పాటు అందించిన మోదుపల్లి వెంకటప్రసాద్‌కు సేవాసమితి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ,ఇటువంటి సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సేవాసమితి ఉచిత విద్యా ఉపాధ్యాయ బృందం సభ్యులు,డాక్టర్ ఓబుల్ రెడ్డి,శివరాం రెడ్డి, సభ్యులు సురేష్,శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా,బండారు రాజు, మాల్యాద్రి పాల్గొన్నారు.

మహిళల హక్కులు, రక్షణ పై అవగాహన సదస్సు.



కర్నూలు నవంబర్ 06 (పి.సి.డబ్ల్యూ న్యూస్): సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు కర్నూలు,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మరియు శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ లు జిల్లా న్యాయ సేవా సంస్థ నందు మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు లా కాలేజీ మరియు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో మహిళల హక్కులు రక్షణ మరియు లింగ సమానత్యం మరియు మహిళలకు సంబంధించిన ప్రాథమిక హక్కులు పై వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది కి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారికి, మహిళా పోలీసులకు, పోలీసులకు, లా కాలేజీ స్టూడెంట్ లకు,ఎన్జీవోలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లీలా వెంకట శేషాద్రి గారు మాట్లాడుతూ మహిళలకు చట్టపరంగా కీలకమైన రక్షణలు, హక్కులు ఉన్నాయని తెలిపారు. గృహహింస నిరోధక చట్టం, 2005 ప్రకారం కుటుంబ సభ్యులు లేదా జీవిత భాగస్వామి నుండి శారీరక మానసిక ఆర్థిక వేధింపుల నుండి మహిళలకు రక్షణ కల్పిస్తుందని తెలిపారు. వరకట్న నిషేధ చట్టం 1961 ద్వారా కట్నం తీసుకోవడం లేదా ఇవ్వడం చట్టపకారం నేరమని తెలిపారు. వరకట్నం వేధింపులకు కఠిన శిక్షలు ఉన్నాయని తెలిపారు. శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ మాట్లాడుతూ పనిచేయు చోట మహిళలకు లైంగిక వేధింపుల నిరోధక చట్టం, 2013 ప్రకారం కార్యాలయంలలో మహిళలకు రక్షణ కల్పిస్తూ లైంగిక వేధింపుల నివారణకు మరియు పరిష్కారానికి ఈ చట్టం తోడ్పడుతుందని తెలిపారు. శాశ్వత లోక్ అదాలత్ అనేది ప్రజా వినియోగ సేవలు కోసం ఏర్పాటు చేయబడిందని తెలిపారు. దీనిలో 10 సేవలకు సంబంధించి వినియోగదారులకు మరియు ఆయా సంస్థలకు గల వివాదాలను కోటి రూపాయల పరిధి వరకు ఎటువంటి కోర్ట్ ఫీజు, ఖర్చు లేకుండా సత్వరంగా పరిష్కరించు కోవచ్చని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంచార్జి డైరెక్టర్ నారాయణమ్మ గారు మాట్లాడుతూ ఎక్కడైనా గృహహింస జరిగినప్పుడు మహిళలు వారి మండలంలో గల సిడిపిఓ లను సంప్రదిస్తే వారు వారికి రక్షణ మరియు చట్టప్రకారం తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. మహిళా హక్కుల కోసం తమ డిపార్ట్మెంట్ లో గల లీగల్ కౌన్సిల్స్ మరియు వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది అన్ని విధాలా కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళల రక్షణ కొరకై పనిచేయు ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం 2013 పై ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్ లను జడ్జి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్,మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంచార్జి ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణమ్మ ,లీగల్ ఎయిడ్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, మహిళా పోలీసులు, లీగల్ టీం సభ్యులు, పోలీసులు, ఎన్జీవోలు, పాల్గొన్నారు.

గావస్కర్, కోహ్లీ సరసన జింబాబ్వే కెప్టెన్ బెన్నెట్!

కెప్టెన్‌గా తొలి టెస్టులోనే అజేయ శతకం.. అరుదైన రికార్డు సొంతం

హరారే: జింబాబ్వే యువ క్రికెటర్, కెప్టెన్ బ్రియాన్ బెన్నెట్ అరుదైన ఘనత సాధించాడు. అఫ్గానిస్థాన్‌తో జరుగుతున్న తొలి టెస్టులో కెప్టెన్‌గా బరిలోకి దిగిన అతడు అద్భుతమైన బ్యాటింగ్‌తో అజేయ శతకం నమోదు చేశాడు. 128 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టుకు అండగా నిలిచాడు. దీంతో భారత క్రికెట్ దిగ్గజాలు సునీల్ గావస్కర్, విరాట్ కోహ్లీ వంటి ఆటగాళ్ల సరసన చోటు సంపాదించాడు.కెప్టెన్‌గా తొలి టెస్టులోనే సెంచరీ సాధించడం అంత సులభమైన విషయం కాదు. ఒత్తిడిని అధిగమిస్తూ జట్టును ముందుండి నడిపించడమే కాకుండా, బ్యాటింగ్‌లోనూ సత్తా చాటడం బెన్నెట్ ప్రత్యేకతగా నిలిచింది. ఈ ఘనత సాధించిన ప్రపంచ క్రికెటర్ల జాబితాలో అతడు 35వ ఆటగాడిగా చేరాడు.గతంలో భారత దిగ్గజాలు సునీల్ గావస్కర్, విరాట్ కోహ్లీతో పాటు విజయ్ హజారే, శుభ్‌మన్ గిల్ కూడా కెప్టెన్‌గా తమ తొలి టెస్టులోనే శతకాలు సాధించారు. ఇప్పుడు బెన్నెట్ కూడా ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో చేరడం విశేషం. జింబాబ్వే క్రికెట్ చరిత్రలోనూ అతడి ఇన్నింగ్స్ ప్రత్యేక గుర్తింపు పొందింది.ఈ మ్యాచ్‌లో మరో జింబాబ్వే బ్యాటర్ బ్రెండన్ టేలర్ కూడా అద్భుతంగా



రాణించాడు. అతడు 131 పరుగులతో శతకం సాధించడంతో జింబాబ్వే బ్యాటింగ్ పటిష్టంగా సాగింది. ఒకే ఇన్నింగ్స్‌లో ఇద్దరు ఆటగాళ్లు శతకాలు సాధించడం జట్టుకు మరింత బలాన్నిచ్చింది.కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన తొలి టెస్టులోనే శతకంతో మెరిసిన బెన్నెట్ తన ప్రతిభను మరోసారి నిరూపించుకున్నాడు. భవిష్యత్తులో జింబాబ్వే క్రికెట్‌కు కీలక ఆటగాడిగా ఎదిగే అవకాశాలున్నాయని ఈ ప్రదర్శన చాటిచెబుతోంది.



రెండో వన్డేకు వరుణుడి ముప్పు!

- వర్షంతో భారత్ ప్రాక్టీస్ రద్దు.. వెల్లింగ్టన్‌లో మ్యాచ్ జరుగుతుందా?

వెల్లింగ్టన్: భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య శనివారం వెల్లింగ్టన్ వేదికగా జరగనున్న రెండో వన్డేకు వర్షం ముప్పు పొంచి ఉంది. ప్రస్తుతం వెల్లింగ్టన్‌లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో భారత జట్టు శుక్రవారం నిర్వహించాల్సిన ప్రాక్టీస్ సెషన్‌ను రద్దు చేసుకుంది. మరోవైపు న్యూజిలాండ్ జట్టు ఇండోర్ స్టేడియంలో సాధన చేసింది.శనివారం కూడా వర్షం కురిసే అవకాశాలు 60 శాతంగా ఉన్నట్లు వాతావరణ అంచనాలు వెల్లడిస్తున్నాయి. మ్యాచ్ ప్రారంభ సమయానికి వర్షం పడే సూచనలు ఉండటంతో ఆట ఆలస్యమయ్యే అవకాశం ఉంది. సాయంత్రం కొంతసేపు వర్షం తగ్గినా, రాత్రికి మళ్లీ వర్షం కురిసే సూచనలున్నాయి. దీంతో మ్యాచ్ పూర్తిగా జరిగే అవకాశాలపై సందేహాలు నెలకొన్నాయి.ఆక్లాండ్ వేదికగా జరిగిన తొలి వన్డేలోనూ వర్షం పలుమార్లు అంతరాయం కలిగించింది. అయినప్పటికీ భారత్ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ప్రస్తుతం ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో ఉంది. రెండో వన్డేలోనూ గెలిచి ఆధిక్యాన్ని పెంచుకోవాలని టీమిండియా భావిస్తుండగా, సిరీస్‌ను సమం చేయాలని న్యూజిలాండ్ పట్టుదలగా ఉంది. అయితే ఈ పోరులో వరుణుడు ఎలాంటి పాత్ర పోషిస్తాడో చూడాలి.

ఫీల్డింగ్‌లో కోహ్లీకి తిరుగులేదు!

బంతి దిశను ముందే పసిగట్టడమే అతడి ప్రత్యేకత.. రోహిత్ చురుకుదనానికీ కోచ్ ప్రశంసలు!

వెల్లింగ్టన్: క్రికెట్‌లో బ్యాటింగ్, బౌలింగ్‌తో పాటు ఫీల్డింగ్ కూడా జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా క్లిష్ట పరిస్థితుల్లో అద్భుతమైన క్యాచ్‌లు పట్టడం, మెరుపు వేగంతో రనౌట్లు చేయడం మ్యాచ్ ఫలితాన్నే మార్చగలవు. ఈ విషయంలో టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మరోసారి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో వీరిద్దరూ ప్రదర్శించిన ఫీల్డింగ్ ప్రతిభపై భారత ఫీల్డింగ్ కోచ్ సుభదీప్ ఘోష్ ప్రశంసలు కురిపించారు.ఆక్లాండ్ వేదికగా జరిగిన తొలి వన్డేలో భారత జట్టు సమష్టి ప్రదర్శనతో ఆకట్టుకుంది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో టీమిండియా ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్‌ను భారత బౌలర్లు, ఫీల్డర్లు సమర్థంగా కట్టడి చేశారు. కివీస్ జట్టు 185 పరుగులకే పరిమితమైంది. ఈ మ్యాచ్‌లో బౌలర్ల ప్రదర్శనతో పాటు ఫీల్డర్ల చురుకుదనం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ముఖ్యంగా విరాట్ కోహ్లీ అందుకున్న అద్భుతమైన క్యాచ్ అభిమానులను ఆకట్టుకుంది. బంతి బ్యాట్‌కు తగిలిన వెంటనే దాని గమనాన్ని అంచనా వేసి, సరైన సమయంలో స్పందిస్తూ కోహ్లీ క్యాచ్‌ను అందుకున్నాడు. ఈ ప్రదర్శన వెనుక ఉన్న కారణాన్ని ఫీల్డింగ్ కోచ్ సుభదీప్ ఘోష్ వివరించారు. కోహ్లీకి కవర్, పాయింట్ స్థానాల్లో ఫీల్డింగ్ చేసిన అపార అనుభవం ఉందని, అందువల్ల బంతి ఏ దిశగా వెళ్లే అవకాశం ఉందో అతడు ముందుగానే అంచనా వేయగలడని తెలిపారు.కోహ్లీకి ఆటపై ఉన్న



అవగాహన, బంతి గమనాన్ని త్వరగా గుర్తించే సామర్థ్యం అతడి ఫీల్డింగ్‌కు ప్రధాన బలమని కోచ్ పేర్కొన్నారు. కేవలం వేగంగా కదలడం మాత్రమే మంచి ఫీల్డింగ్ కాదని, బంతి బ్యాట్‌కు తగలకముందే దాని దిశను అంచనా వేయడం కూడా ఎంతో ముఖ్యమని వివరించారు. కోహ్లీ విషయంలో ఈ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయని కొనియాడారు.ఇక రోహిత్ శర్మ కూడా తొలి వన్డేలో తన చురుకుదనాన్ని ప్రదర్శించాడు. న్యూజిలాండ్ బ్యాటర్‌ను రనౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. బంతి స్క్వేర్ లెగ్ వైపు వెళ్లే అవకాశాన్ని ముందుగానే గుర్తించి, ఆ దిశగా వేగంగా కదిలాడని కోచ్ వెల్లడించారు. రోహిత్ సమయస్ఫూర్తితో వ్యవహరించడం వల్లే ఆ రనౌట్ సాధ్యమైందని ప్రశంసించారు.విదేశీ పర్యటనల్లో ఫీల్డింగ్ చేయడం అంత సులభం కాదని సుభదీప్ ఘోష్ అభిప్రాయపడ్డారు. ఒక్కో దేశంలో మైదానాల పరిమాణం, వాతావరణ పరిస్థితులు, పిచ్ స్వభావం భిన్నంగా ఉంటాయని చెప్పారు. వాటికి అనుగుణంగా ఆటగాళ్లు తమ ఫీల్డింగ్ స్థానాలను, కదలికలను మార్చుకోవాల్సి ఉంటుందని సూచించారు. సరైన మానసిక సంసిద్ధతతో పాటు బంతి దిశను గుర్తించిన వెంటనే తొలి అడుగు వేయడం అత్యంత కీలకమని వివరించారు.టీమిండియా ఫీల్డింగ్‌లో క్యాచింగ్, గ్రౌండ్ ఫీల్డింగ్, ఆటగాళ్ల చురుకుదనం మెరుగ్గా ఉన్నాయని కోచ్ సంతృప్తి వ్యక్తం చేశారు. జట్టులోని ప్రతి ఆటగాడు ఫీల్డింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల సమష్టి ప్రదర్శన సాధ్యమవుతోందని పేర్కొన్నారు.మొత్తానికి తొలి వన్డేలో కోహ్లీ అద్భుతమైన క్యాచ్, రోహిత్ కీలక రనౌట్ భారత జట్టు ఫీల్డింగ్ సామర్థ్యాన్ని మరోసారి చాటిచెప్పాయి. బ్యాటింగ్‌లో పరుగులు చేయడమే కాకుండా, ఫీల్డింగ్‌లోనూ మ్యాచ్ గమనాన్ని మార్చగల ఆటగాళ్లుగా వీరిద్దరూ తమ ప్రత్యేకతను నిరూపించుకున్నారు. న్యూజిలాండ్‌తో మిగిలిన మ్యాచ్‌ల్లోనూ ఇదే జోరు కొనసాగించాలని టీమిండియా అభిమానులు ఆశిస్తున్నారు.

ఆస్ట్రేలియా జట్టు కన్సల్టెంట్ కోచ్‌గా మైఖేల్ హస్సీ

- **యాషెస్, వన్డే ప్రపంచకప్‌పై ప్రత్యేక దృష్టి.. టీ20 జట్టుకు సలహాదారుడిగానూ బాధ్యతలు**



సిడ్నీ: ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు కోచింగ్ బృందంలోకి మాజీ స్టార్ బ్యాటర్ మైఖేల్ హస్సీ తిరిగి చేరాడు. అతడిని జాతీయ జట్టుకు కన్సల్టెంట్ కోచ్‌గా క్రికెట్ ఆస్ట్రేలియా నియమించింది. రాబోయే రెండేళ్లలో జరగనున్న కీలక అంతర్జాతీయ టోర్నీలను దృష్టిలో పెట్టుకుని ఈ నియామకం చేపట్టింది. 2027లో ఇంగ్లండ్‌తో జరిగే ప్రతిష్ఠాత్మక యాషెస్ సిరీస్, అదే ఏడాది జరిగే వన్డే ప్రపంచకప్ కోసం హస్సీ తన సేవలు అందించనున్నాడు.అంతేకాకుండా 2028లో అమెరికాలోని లాస్‌ఏంజెలెస్‌లో జరిగే ఒలింపిక్స్, టీ20 ప్రపంచకప్ కోసం ఆస్ట్రేలియా టీ20 జట్టుకు సలహాదారుడిగా వ్యవహరించనున్నాడు. టీ20 ఫార్మాట్‌లో జట్టు ప్రణాళికలు, ప్రత్యర్థుల బలాబలాల విశ్లేషణ, ఆటగాళ్ల ఎంపిక, వారి ప్రదర్శన మెరుగుపరిచే అంశాల్లో కీలక సూచనలు చేయనున్నాడు.ఆస్ట్రేలియా జట్టు ఇటీవల టెస్టు క్రికెట్‌లో బ్యాటింగ్ వైఫల్యాలతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో 2-1తో ఓటమి పాలవడంతో బ్యాటింగ్ విభాగంపై విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అనుభవజ్ఞుడైన హస్సీ సేవలను వినియోగించుకోవాలని క్రికెట్ ఆస్ట్రేలియా నిర్ణయించింది.51 ఏళ్ల హస్సీ ఆస్ట్రేలియా తరఫున 79 టెస్టులు, 185 వన్డేలు, 38 టీ20లు ఆడాడు. అంతర్జాతీయంగా 300కు పైగా మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించాడు. అద్భుతమైన బ్యాటింగ్ నైపుణ్యంతో 'మిస్టర్ క్రికెట్'గా గుర్తింపు పొందాడు. ఆటకు వీడ్కోలు పలికిన తర్వాత కోచింగ్ రంగంలోనూ తనదైన ముద్ర వేశాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు దీర్ఘకాలం బ్యాటింగ్ కోచ్‌గా పనిచేశాడు. 2022లో టీ20 ప్రపంచకప్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు కోచింగ్ బృందంలోనూ సభ్యుడిగా ఉన్నాడు. ఇటీవల ది హండ్రెడ్ టోర్నీలో వెల్ష్ ఫైర్ జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు.ఆస్ట్రేలియా ప్రధాన కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ హస్సీ నియామకంపై హర్షం వ్యక్తం చేశాడు.

కేకేఆర్ అభిమానుల ద్వేషాన్ని భరించలేకపోయా!

శుభ్‌మన్ గిల్ సెంచరీ చేసిన ప్రతిసారీ నాపై ట్రోలింగ్.. మనసులోని బాధను బయటపెట్టిన వెంకటేశ్ అయ్యర్

న్యూఢిల్లీ: ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) అభిమానుల నుంచి ఎదురైన విమర్శలు, సోషల్ మీడియా ట్రోలింగ్‌పై భారత ఆల్‌రౌండర్ వెంకటేశ్ అయ్యర్ తొలిసారి మనసు విప్పాడు. శుభ్‌మన్ గిల్‌ను కేకేఆర్ జట్టు వదులుకుని తనను కొనసాగించిన నిర్ణయంతో అప్పట్లో అభిమానులు తనను లక్ష్యంగా చేసుకున్నారని వెల్లడించాడు. గిల్ ఎప్పుడు సెంచరీ చేసినా కేకేఆర్ అభిమానుల పేజీల్లో తనపై విమర్శలు వెల్లువెత్తేవని ఆవేదన వ్యక్తం చేశాడు.మాజీ భారత క్రికెటర్ ఆకాశ్ చోప్రా నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో వెంకటేశ్ అయ్యర్ ఈ విషయాలను వెల్లడించాడు. 2022 ఐపీఎల్ మెగా వేలానికి ముందు కేకేఆర్ జట్టు తనను రూ.8 కోట్లకు రిటైన్ చేసుకుని, శుభ్‌మన్ గిల్‌ను వదులుకుంది. అనంతరం గుజరాత్ టైటాన్స్ గిల్‌ను తమ జట్టులోకి తీసుకుంది. అప్పటి నుంచి అభిమానుల నుంచి తనకు విమర్శలు ఎదురవుతున్నాయని అయ్యర్ తెలిపాడు.గిల్ సెంచరీ చేసిన ప్రతిసారీ కేకేఆర్ అభిమానులు సామాజిక మాధ్యమాల్లో 'బంగారం కోసం వెతుకుతూ వజ్రాన్ని కోల్పోయాం' అంటూ వ్యాఖ్యలు చేసేవారని చెప్పాడు. చాలా కాలంగా ఇలాంటి ద్వేషపూరిత వ్యాఖ్యలను ఎదుర్కొంటున్నానని, ఇప్పటికీ ఆ పరిస్థితి కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశాడు.తనకు ఎదురైన విమర్శలపై స్పందిస్తూ.. జట్టు ఆటగాళ్లను కొనసాగించాలా? వద్దా? అనే నిర్ణయం పూర్తిగా యాజమాన్యానిదేనని స్పష్టం చేశాడు. తాను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, తనను కొనసాగించాలనే నిర్ణయాన్ని ఎందుకు తిరస్కరించాల్సి వస్తుందని ప్రశ్నించాడు. ఆటగాళ్లను ఎంపిక చేయడం, వేలంలో ఖర్చు చేయడం వంటి అంశాలు జట్టు యాజమాన్యం పరిధిలోకి వస్తాయని వివరించాడు.కేకేఆర్ జట్టు గతంలో సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్ వంటి ఆటగాళ్లను కూడా వదులుకుందని గుర్తుచేశాడు. అనంతరం వారిద్దరూ భారత



జట్టుకు నాయకత్వం వహించే స్థాయికి ఎదిగారని పేర్కొన్నాడు. గతంలో తీసుకున్న నిర్ణయాలను ప్రస్తుత ఫలితాలతో పోల్చి విమర్శించడం సులభమేనని, కానీ ఆ సమయంలో యాజమాన్యం పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుందని అభిప్రాయపడ్డాడు.ఇక 2025 ఐపీఎల్ వేలంలో కేకేఆర్ వెంకటేశ్ అయ్యర్‌ను రూ.23.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అయితే 2026 సీజన్‌కు ముందు అతడిని విడుదల చేయడంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టులోకి చేరాడు. కేకేఆర్‌తో తనకు భావోద్వేగ అనుబంధం ఉన్నప్పటికీ, వృత్తిపరమైన ఆటగాడిగా కొత్త జట్టుకు అలవాటు పడాల్సిందేనని చెప్పాడు.ఆర్‌సీబీ అభిమానుల క్రికెట్ పట్ల అభిమానం, జట్టు పట్ల చూపించే ప్రేమ తనను ఆశ్చర్యపరిచాయని వెంకటేశ్ తెలిపాడు. మ్యాచ్‌లకు ముందు కొందరు అభిమానులు ఆర్‌సీబీ జెర్సీని పూ జించడం చూశానని, వారి అభిమానం మరో స్థాయిలో ఉంటుం దని పేర్కొన్నాడు. కేకేఆర్ నుంచి ఆర్‌సీబీకి మారిన తర్వాత కొత్త వాతావరణంలో తనకు మంచి అనుభవం ఎదురైందని వెల్లడించాడు.ఒక ఆటగాడికి జట్టు ఎంపికలో ఎలాంటి పాత్ర ఉం డదని, యాజమాన్య నిర్ణయాలకు అతడిని బాధ్యుడిగా చేయడం సరికాదని వెంకటేశ్ అయ్యర్ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. ఆట గాళ్ల ప్రదర్శనను విమర్శించే హక్కు అభిమానులకు ఉన్నప్పటికీ, వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదనే చర్చకు ఈ వ్యాఖ్యలు తెరలేపాయి.

చంద్రయాన్ విడుదలకు సిద్ధం

- ఈ నెల 13న ప్రేక్షకుల ముందుకు.. ట్రైలర్ విడుదల



'రాజు వెడ్స్ రాంబాయి' చిత్ర విజయంతో మంచి గుర్తింపు పొందిన నిర్మాత వేణు ఊడుగుల సమర్పణలో మరో ఆసక్తికరమైన చిత్రం 'చంద్రయాన్' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా ఈ నెల 13న భారీ స్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. వినూత్నమైన కథాంశం, ఆసక్తికరమైన సన్నివేశాలతో ట్రైలర్ ప్రేక్షకుల్లో సినిమాపై అంచనాలను పెంచుతోంది.ఈ చిత్రంలో శివకుమార్ ధీకొండ, స్వప్న ప్రియ దర్శిని, రవి శివతేజ, వంశీధర్, లోకేష్, బలగం సత్యనారాయణ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సింబ స్క్రీన్ స్టోరీస్ పతాకంపై ప్రవీణ్ మొలక నిర్మించగా, శ్రీనాథ్ చంద్రశేఖర్ దర్శకత్వం వహించారు. **వినూత్న ప్రయోగంతో ఆసక్తికర కథనం**గూగుల్ సహాయంతో రాకెట్ తయారు చేసి చంద్రుడిపైకి వెళ్లాలని నలుగురు యువకులు ప్రయత్నాలు ప్రారంభిస్తారు. అందుకోసం తమకు అందుబాటులో ఉన్న వస్తువులతోనే రాకెట్ తయారీకి సిద్ధమవుతారు. రాకెట్‌కు ఇంధనంగా తవుడును ఉపయోగించడం, చంద్రుడిపై వాతావరణంలో జీవించగలదో లేదో తెలుసుకునేందుకు కోడిని అద్దెకు తీసుకురావడం వంటి సన్నివేశాలు వినోదాన్ని పంచుతున్నాయి. సైన్స్‌కు సైతం కొత్త మలుపులు ఇచ్చేలా ఈ యువకుల ప్రయోగాలు సాగుతాయి.అయితే వారి ప్రయత్నాలను గ్రామస్థులు మరో కోణంలో చూస్తారు. రాకెట్ ప్రయోగం గ్రామానికి కీడు చేస్తుందని భావించి వ్యతిరేకిస్తారు. ఎవరూ తమ ప్రయోగాలను నమ్మకపోవడం, ప్రోత్సహించకపోవడం వంటి పరిస్థితుల మధ్య ఆ నలుగురు యువకులు తమ ప్రయత్నాలను కొనసాగిస్తారు. ఈ క్రమంలో గ్రామంలో హత్య ఘటన వెలుగులోకి రావడం, బాబా భాస్కర్ పాత్ర పరిచయం కావడం కథలో ఉత్కంఠను పెంచుతున్నాయి. ఎలాంటి ప్రోత్సాహం లేకపోయినా తమకు దొరికిన వస్తువులతో రాకెట్‌ను ఎలా తయారు చేశారు? వారి ప్రయోగం ఎంతవరకు విజయవంతమైంది? నిజంగానే చంద్రుడిపైకి ప్రయాణించారా? అనే ప్రశ్నలను రేకెత్తిస్తూ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. వినోదంతో పాటు ఉత్కంఠను కలిగించే అంశాలు సినిమాలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ చిత్రానికి పుల్లారావు దాసరి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించగా, శ్రీధర్ మేస్త్రి, మందర్ పన్సేకర్ నిర్మాణ రూపకల్పన చేశారు. శ్రీనివాస బి. ఛాయాగ్రహణం, హర్ష ప్రవీణ్ సంగీతం అందించారు. ఈ నెల 13న విడుదల కానున్న 'చంద్రయాన్' ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

'మహాకాళి' శక్తికి ప్రతీకగా..

'అయిగిరి నందిని'

- భక్తి భావాలతో తొలి పాట విడుదల



ఆర్‌కేడీ స్టూడియోస్ నిర్మిస్తున్న 'మహాకాళి' చిత్రం నుంచి తొలి పాట 'అయిగిరి నందిని'ని చిత్రబృందం విడుదల చేసింది. ఆదిశంకరాచార్యులు రచించిన ప్రసిద్ధ స్తోత్రానికి శక్తిమంతమైన సంగీత రూపం అందించారు. మహాకాళి అమ్మవారి ఉగ్రశక్తి, దివ్య తేజస్సును ప్రతిబింబించేలా ఈ పాటను రూపొందించారు.స్మరణ్ సాయి స్వరపరిచి, సంగీత రూపకల్పన చేయగా.. అనిలా రాజీవ్, గీతా మాధురి, సాయి చరణ్ గాత్రాన్ని అందించారు. ఇప్పటికే విడుదలైన అక్షయ్ ఖన్నా యుద్ధ నినాద టీజర్‌కు మంచి స్పందన లభించింది. ఆయన నటన, తెరపై కనిపించిన తీరు సినిమాపై అంచనాలను పెంచాయి. తాజాగా విడుదలైన పాటతో చిత్రంలోని భక్తి, ఆధ్యాత్మిక కోణాన్ని పరిచయం చేశారు.ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. భారతీయ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాల నేపథ్యంలో భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

ప్రతి అమ్మాయి కీర్తి పాత్రతో అనుబంధం పెంచుకుంటుంది

- 'ఇట్లు అర్జున' కథానాయిక అనస్వర రాజన్



హీరో నాగార్జున సమర్పణలో, వెంకీ కుడుముల నిర్మాణంలో తెరకెక్కిన 'ఇట్లు అర్జున' చిత్రంలో కీర్తి పాత్ర ప్రతి అమ్మాయికి దగ్గరగా ఉంటుందని కథానాయిక అనస్వర రాజన్ తెలిపారు. ఈ చిత్రం నవంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆమె సినిమా విశేషాలను పంచుకున్నారు.తెలుగులో తాను తొలిసారిగా అంగీకరించిన సినిమా 'ఇట్లు అర్జున' అని, ఇందులో కీర్తి పాత్ర ఎంతో అమాయకంగా, ఉత్సాహంగా ఉంటుందని చెప్పారు. ఇప్పటివరకు చేసిన పాత్రలతో పోలిస్తే ఇది చాలా భిన్నమైన అనుభూతినిచ్చిందన్నారు. హీరో అర్జున్‌కు మాటలు రాకపోవడం, అతడు తన ప్రేమను ఎలా వ్యక్తం చేస్తాడన్నదే కథలో ఆసక్తికరమైన అంశమని పేర్కొన్నారు.దర్శకుడు మహేష్ ఉప్పల కథను తెరకెక్కించిన విధానం తనకు నచ్చిందని, హీరోగా పరిచయమవుతున్న అనీష్ మూగవాడి పాత్రకు పూర్తి న్యాయం చేశారని ప్రశంసించారు. ఈ సినిమా కోసం ఇద్దరం ప్రత్యేకంగా సాధన చేశామని తెలిపారు.

'మదరాసి రబ్బరు బొమ్మ'తో 'టైసన్ నాయుడు' పాటల సందడి ప్రారంభం

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నేహా శెట్టి జంటగా ఫోక్ పాట విడుదల


భీమ్స్ సిసిరోలియో సంగీతానికి ఆకట్టుకుంటున్న ప్రేక్షకులు



బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా, సాగర్ కె. చంద్ర దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'టైసన్ నాయుడు' సినిమా నుంచి తొలి పాట 'మదరాసి రబ్బరు బొమ్మ' విడుదలైంది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రానికి హరీష్ కట్టా కార్యనిర్వాహక నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇందులో సాయి శ్రీనివాస్ మునుపెన్నడూ కనిపించని మాస్ లుక్‌లో శక్తిమంతమైన పోలీసు అధికారిగా నటిస్తున్నారు. నేహా శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్, ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించింది.తాజాగా విడుదలైన 'మదరాసి రబ్బరు బొమ్మ' పాటతో చిత్ర సంగీత ప్రయాణం ప్రారంభమైంది. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ పాట జానపద శైలిలో ఉత్సాహభరితమైన బాణీలు, వేగవంతమైన సంగీతంతో ఆకట్టుకుంటోంది. పల్లె వాతావరణాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన ఈ పాటలో వినోదంతో పాటు మాస్ ఆకర్షణను జోడించారు.సురేష్ గంగుల అందించిన సాహిత్యం పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హీరో, హీరోయిన్ మధ్య సరదాగా సాగే ప్రేమ సంభాషణలను ఆయన పదాలతో అందంగా ఆవిష్కరించారు. నల్గొండ గద్దర్ నర్సన్న, రోహిణి సొరట్ తమ గంభీరమైన గాత్రంతో పాటకు మరింత ఉత్సాహాన్ని అందించారు.**ఆకట్టుకున్న జంట నృత్యాలు** పాట చిత్రీకరణలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నేహా శెట్టి రంగుల జానపద దుస్తుల్లో కనిపించారు. సాయి శ్రీనివాస్ తన ఉత్సాహభరితమైన నృత్యాలతో ఆకట్టుకోగా, నేహా శెట్టి కూడా అందమైన నృత్య కదలికలతో అలరించారు. ఇద్దరి మధ్య తెరపై కనిపించిన జోడీ, నృత్యాల సమన్వయం పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విజయ్ పోలాకి నృత్య రూపకల్పన చేశారు. ఈ సినిమా విడుదల తేదీని చిత్రబృందం త్వరలో ప్రకటించనుంది.

మరో పవర్‌ఫుల్ పాత్రలో కమల్ హాసన్.. 'సండియార్'గా సరికొత్త అవతారం

ఫస్ట్‌లుక్ పోస్టర్ విడుదల.. యాక్షన్ డ్రామాపై పెరుగుతున్న అంచనాలు



విలక్షణ నటుడు కమల్ హాసన్ మరోసారి పవర్‌ఫుల్ పాత్రతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. దర్శకుడు ఎస్.యు. అరుణ్ కుమార్ తెరకెక్కిస్తున్న పూర్తి స్థాయి యాక్షన్ డ్రామాలో ఆయన నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి 'సండియార్' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ చిత్రబృందం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో కమల్ హాసన్ గతంలో ఎన్నడూ కనిపించని రఫ్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో దర్శనమిచ్చారు.**రక్తపు మరకలతో ఆసక్తికర ఫస్ట్‌లుక్** ఫస్ట్‌లుక్‌లో కమల్ హాసన్ ఉప్పు మిరియాల రంగు జుట్టు, బూడిద రంగు గడ్డంతో సరికొత్తగా కనిపిస్తున్నారు. ముదురు గోధుమ రంగు చొక్కా ధరించి వాహనం కిటికీకి ఆనుకుని గంభీరమైన చూపులతో కనిపించిన ఆయన రూపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వాహనంపై కనిపిస్తున్న రక్తపు మరకలు పోస్టర్‌కు మరింత ఉత్కంఠను జోడిస్తున్నాయి. హింసాత్మక పరిస్థితుల మధ్య సాగే బలమైన పాత్రలో ఆయన కనిపించబోతున్నారనే ఆసక్తిని ఈ పోస్టర్ కలిగిస్తోంది.'సండియార్' అనే టైటిల్ ధైర్యం, తెగువ, శక్తిమంతమైన వ్యక్తిత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. కమల్ హాసన్ లుక్, ఆయన ముఖంలోని తీవ్రత, శరీర భాష చూస్తుంటే రాజీ పడని మనస్తత్వం కలిగిన వ్యక్తి పాత్రలో కనిపించనున్నట్లు అర్థమవుతోంది. ఫస్ట్‌లుక్ విడుదలతోనే ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది.**భారీ సాంకేతిక బృందంతో నిర్మాణం** 'సేతుపతి', 'చిత్తా' వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాలను తెరకెక్కించిన ఎస్.యు. అరుణ్ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, టర్మరిక్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ పతాకాలపై కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, సునీల్ కె.ఎస్ ఛాయాగ్రహణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అన్బరివ్ యాక్షన్ కొరియోగ్రాఫర్లుగా, అమృతా రామ్ వస్త్రాల రూపకర్తగా పనిచేస్తున్నారు. యాక్షన్, ఉత్కంఠభరిత కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రం కమల్ హాసన్ అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతోంది.